ప్రజాశక్తి

శనివారం 18 ఫిబ్రవరి 2023 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



శివరాత్రికి యనమలకుదురు ఆలయం ముస్తాబు

ఆక్వా జోన్లలో మార్పులు పూర్తి

భారీగా తగ్గిన విస్తీర్ణం ● విద్యుత్ రాయితీ ఇక కొంతమందికే

ప్రజాశక్తి – కృష్ణా ప్రతినిధి

ఆక్వా జోన్ల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ పూర్తికావచ్చింది. ఇప్పటికే చేపలు, రొయ్యల చెరువుల రీ సర్వే ప్రక్రియను మత్స్యశాఖ పూర్తి చేసింది. సముద్రతీర ప్రాంతంలోని సిఆర్‌జడ్, మడ అడవులు, నదీ పరీవాహక ప్రాంతాలు, వ్యవసాయ భూములను ఈ జోన్ పరిధి నుంచి మినహాయించారు. దీంతో గతంతో పోలిస్తే నూతన జోన్ల విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోతుంది. త్వరలోనే దీనికి సంబంధించి జిల్లాస్థాయి కమిటీ ఆమోదం లభించనుంది. అనంతరం ప్రభుత్వం గజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంటుంది. తాజాగా నిర్థారించిన ఈ జోన్ల పరిధిలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్న ఆక్వా చెరువులకు మాత్రమే విద్యుత్ రాయితీ లభిస్తుంది.



గత రెండున్నర దశాబ్దాలకాలంలో సముద్ర తీర ప్రాంత, నదీపరీవాహక, వ్యవసాయ భూములు పెద్దఎత్తున ఆక్వా చెరువులుగా మారిపోయాయి. కృష్ణాజిల్లాలోని 17 మండలాల్లో 95,193.46 ఎకరాలను 2018లో ఆక్వా జోన్ల పరిధిలో చేర్చారు. తాజాగా సిఆర్‌జడ్, నదీపరీవాహక, వ్యవసాయ భూముల్లో ప్రభుత్వ అనుమతులు లేకుండా తవ్విన చెరువులను ఈ పరిధి నుంచి తొలగించారు. మచిలీపట్నం, బంటు మిల్లి, కృత్తివెన్ను, పెడన, పెదపారుపూడి, గుడివాడ, నందివాడ, బాపులపాడు, చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి, కోడూరు, నాగాయలంక, అవనిగడ్డ మండలాల్లోని 47,045 ఎకరాల విస్తీర్ణంలోని చెరువులు మాత్రమే ఆక్వా జోన్ పరిధిలోకి వచ్చాయి. ఈ జోన్ పరిధిలోకి వచ్చే మండలాలకు సంబంధించిన మ్యాప్‌లను ఎపి శాటిలైట్ నుంచి డౌన్‌లోడ్ చేశారు. ఈమ్యాప్‌లో ఆక్వా జోన్లను తేలిగ్గా గుర్తించేందుకు ప్రత్యేకంగా నీలి రంగుతో నింపుతున్నారు.

ఈ జోన్ల పరిధిలోని చెరువులకే విద్యుత్ రాయితీ

గతంలో జిల్లాలోని 8,279 కనెక్షన్లకు ఆక్వా విద్యుత్ రాయితీ అందించారు. జోన్ల సర్వే పూర్తయిన గత ఏడాది మార్చిలో ఆక్వా సాగుచేస్తున్న రైతులకు ప్రభుత్వం విద్యుత్ రాయితీని పూర్తి స్థాయిలో నిలిపివేసింది. దీంతో ఆక్వా వినియోగానికి విద్యుత్ యూనిట్ వ్యయం రూ.1.75 నుంచి 4 రూపాయలకు పెరిగింది. దీంతో రైతులకు బిల్లులు రెట్టింపయ్యాయి. ఇదే సమయంలో మేత ధరలు ఆకాశాన్నంటాయి. సాగు భారం పెరగడంతో రైతులకు గిట్టుబాటు కావడంలేదు. దీంతో ఆక్వా సాగును తగ్గించారు. ఈనేపథ్యంలో మరోసారి ఆక్వా జోన్లను నిర్థారించేందుకు ప్రభుత్వం పూనుకుంది. సర్వే పూర్తయిన క్రమంలో ఈ నెల నుంచి 2,319 కనెక్షన్లకు మాత్రమే ప్రభుత్వం విద్యుత్ రాయితీ అందిస్తుంది.

రీసర్వేతో భూ వివాదాలకు చెల్లు

ల్యాండ్ రెగ్యులేషన్స్ డైరెక్టర్ ఫూల్ చంద్ర ప్రసాద్



మాట్లాడుతున్న ఫూల్ చంద్రప్రసాద్

ప్రజాశక్తి - గుడ్లవల్లేరు : రాష్ట్రంలో చేపట్టిన రీసర్వేతో భూ వివాదాలకు చెక్ పెట్టడంతోపాటు భూ యజమానులకు రక్షణ కల్పిస్తుందని ల్యాండ్ రెగ్యులేషన్స్ డైరెక్టర్ ఫూల్ చంద్ర అన్నారు. కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం వేముగుంట గ్రామంలో శుక్రవారం కేంద్ర బందం పర్యటించింది. గ్రామంలో పూర్తిచేసిన రీసర్వే ప్రక్రియను అధికారులతో కలిసి స్టోన్ ప్లాంటేషన్, పాత, కొత్త భూమి రికార్డులను పరిశీలించింది. రైతులతో ముచ్చటించి రీసర్వేపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకుంది. కోర్టుల్లో సైతం తేలని భూవివాదాలకు పరిష్కారం లభించిందని రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. భూ తగాదాలు తగ్గాయని రెవెన్యూ, పోలీసు అధికారులు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కేంద్ర బృందం సభ్యులు ఫూల్ చంద్ర ప్రసాద్ మాట్లాడారు. సర్వే అండ్ సెటిల్‌మెంట్ కమిషనర్ సిద్ధార్థ్ జైన్ మాట్లాడుతూ రీసర్వే భూ యజమానులకు భరోసాను కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెసి డాక్టర్ అపరాజిత సింగ్, ల్యాండ్ రెగ్యులేషన్స్ డిప్యూటీ డైరెక్టర్ సుశాంత్, ఏడీ సర్వే గోపాల్ రాజా, గుడివాడ ఆర్డీఓ పి.పద్మావతి, ఎంపీడీఓ డి.శ్రీనివాస్, తహసీల్దార్ అబ్దుల్ రహమాన్ మస్తానా, డిప్యూటీ తహశీల్దారు కనకదుర్గ పాల్గొన్నారు. ముందుగా కేంద్ర బందం గుడ్లవల్లేరు 1వ గ్రామ సచివాలయాన్ని సందర్శించింది. అక్కడ అందుతున్న సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకుంది. సచివాలయంలో ప్రదర్శనగా ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల లబ్ధి వివరాలతోపాటు రిజిస్టర్లను పరిశీలించింది. అనంతరం వేమవరంలోని కొండాలమ్మ గుడిలో అమ్మవారిని దర్శనం చేసుకుంది.



ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న డిల్లీరావు, విష్ణు, వెలంపల్లి

ప్రాచీన హస్త కళలకు ప్రాచుర్యం కల్పించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : భారతీయ సాంస్కృతి సాంప్రదాయలకు ప్రతి రూపమైన ప్రాచీన హస్త కళలను అదరించి హస్త కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ హస్త కళాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పిన్నమనేని పాలిక్లీనిక్‌రోడ్డులోగల సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ఆవరణంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి హస్త కళాల ప్రదర్శన లేపాక్షి క్రాఫ్ట్ బజార్ –2023ను శుక్రవారం కలెక్టర్ డిల్లీరావు, శాసనసభ్యులు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. హస్త కళల అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ యం.విశ్వ, ఛైర్మన్ బి. విజయలక్ష్మి, లేపాక్షి ఒఎస్‌డి లక్ష్మినారాయణ, మేనేజర్ యం సురేష్, ఎగ్జిబిషన్ ఇన్‌ఛార్జి మేనేజర్ బి. శైలజ పాల్గొన్నారు.

20న ఎఫ్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ధర్నా : సిఐటియు

ప్రజాశక్తి-కంచికచర్ల: గ్రామ పంచాయతీ కార్మికులు, గ్రీన్ అంబాసిడర్ల జీతాలు, ఉద్యోగాలకు ఎసరు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న విజయవాడ ధర్నా చౌక్ వద్ద తలపెట్టిన ఆందోళనను జయప్రదం చేయాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ కోరారు. శుక్రవారం కంచికచర్ల గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుల సమావేశం స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో యూనియన్ జిల్లా అధ్యక్షులు బెజ్జం భూషణం అధ్యక్షతన జరిగింది. శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బంది, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, పర్మినెంట్ ఉద్యోగులకు రోజువారీ హాజరు విధానంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పులు, జీతాలు, ఉద్యోగ మనుగడను దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించటంతో పాటు గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు పనిభద్రత కల్పించాలని, ప్రభుత్వం జారీ చేసిన జిఒలు 132, 680 వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీనివాస్

ప్రజాశక్తి-చందర్లపాడు: సిఐటియు కార్యాలయంలో మండల అధ్యక్షురాలు ఇ.కమల అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఎ.కమల మాట్లాడుతూ కార్మికుల హాజరు విధానంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పులు జీతాలకే కాక ఉద్యోగాలకు కూడా ఎసరు పెట్టే ప్రమాదం ఏర్పడిందన్నారు. దీనికి వ్యతిరేకంగా 20న విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు, మధ్యాహ్న భోజన కార్మికురాలు వేల్పుల స్వరూప, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఈదర జాను, కర్ల లక్ష్మయ్య, జె.లక్ష్మయ్య, మోహనరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమల

సీజనల్ హాస్టల్ ప్రారంభం

ప్రజాశక్తి-చందర్లపాడు: మండలంలోని మునగాలపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సీజనల్ హాస్టల్‌ను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవనోపాధి కోసం ఆయా కాలాల్లో వివిధ ప్రాంతాలకు వలస వెళ్లే కుటుంబాల పిల్లలు, విద్యార్థుల భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేకంగా ఆయా గ్రామాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో సీజనల్ హాస్టళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విద్యతో పాటు మూడు పూటలా ఆహారం, మూడు నెలల పాటు వసతి ఏర్పాట్లు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేల్పుల యేసమ్మ, ఎంఈఓ బాలాజీ నాయక్, నాయకులు పెద్దబ్బాయి, పాఠశాల అధ్యాపకులు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



గీతాంజలిలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవం

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: అప్సా మైలవరం డివిజన్ ఆధ్వర్యంలో స్థానిక గీతాంజలి హైస్కూల్లో జాతీయ వైజ్ఞానిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలిండియా పీపుల్స్ సైన్స్ నెట్వర్క్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఇన్వైటి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రాచీన కాలంగా శాస్త్రవేత్తలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అనేక ప్రశ్నలను విద్యార్థులను అడుగుతూ సమాధానాలను రాబట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రఘురాం, ఎస్ఎస్‌కె పబ్లిక్ స్కూల్ అధినేత మోహన్‌రావు, డివిజన్ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, రెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.



'ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి'

ప్రజాశక్తి-మైలవరం: ప్రభుత్వం ప్రజల కోసం అందిస్తున్న ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని చంద్రాల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ నరేష్ అన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా వెల్వడం సర్పంచి ధర్మరాజు ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రకరకాల మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. బాల్యవివాహాలు చేసుకోకూడదని, అలా చేసుకున్నట్లయితే అనేక అనర్థాలను ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. గర్భిణీ స్త్రీలు ఐరన్, రిచ్ డైట్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సత్యవాణి, కేజియా కుమార్, సూపర్వైజర్ రామా, హెల్త్ అసిస్టెంట్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



అమ్రితసాయిలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-కంచికచర్ల: పరిటాల పరిధిలోని అమ్రితసాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో 22 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.రామ్మోహన్‌రావు తెలిపారు. చెన్నైకు చెందిన సుందరం ఫార్చునర్స్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాలు సాధించారని తెలిపారు. మోటార్ రంగంలోనే అతి పెద్దదైన టివిఎస్ గ్రూప్ అఫ్ కంపెనీస్‌లో భాగమైన సుందరం ఫార్చునర్స్ కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులు కళాశాల బిటెక్ ఫైనలియర్ విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శశిధర్, ప్లేసెమెంట్ ఆఫీసర్ పి.చిరంజీవి అభినందించారు.



అంబేద్కర్ స్మృతివనం పనుల పరిశీలన



ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ స్వరాజ్య మైదానంలో జరుగుతున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులు, స్మృతివనం పనుల పురోగతిని మున్సిపల్ శాఖ స్పెషల్ సిఎస్ వై.శ్రీలక్ష్మీ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం పరిశీలించారు. విగ్రహ ఏర్పాటుకై సిద్ధంగా ఉన్న అంబేద్కర్ విగ్రహ భాగాల తయారీ వివరాలను అధికారులను అడిగి తెలుసుకొని వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీ మాట్లాడుతూ నిర్దేశించిన సమయానికి అంబేద్కర్ స్మృతివనం, విగ్రహం పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. 80 అడుగుల పీఠంపై 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విగ్రహం మొత్తం 13 భాగాలుగా తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కారిడార్ మొత్తంలో గ్రానైట్ ఫుట్ ఫాత్, కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి కావాల్సిందన్నారు.



అక్రమ కట్టడాలపై టిడిపి వినతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణంలో అక్రమ కట్టడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని వాటిని నియంత్రించాలని టిడిపి కౌన్సిలర్లు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శివ కోటేశ్వరావు కలిసి వినతిపత్రం అందజేశారు. ఆర్టీసీ అవరణలో ఇన్ ఔట్ గేట్ వద్ద గత మూడు రోజులుగా జరుగుతున్న అక్రమ నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. బస్టాండ్ ఆవరణలో ఉన్న స్థలాన్ని ఎవరికి కేటాయించారు, ఎంత కేటాయించారు, ఏ పనుల కోసం కేటాయించారో సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మీ, పేరం సైదేశ్వరరావు, నకిరికంటి వెంకటి, సంగెపు బుజ్జి, గొట్టే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా

ప్రజాశక్తి-నందిగామ

మండలంలోని జొన్నలగడ్డ నుండి తెలంగాణకు అక్రమంగా టిప్పర్ల ద్వారా ఇసుక తరలించడాన్ని తెలంగాణ బోర్డర్ వద్ద టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఇసుక కొరత వల్ల పనులు లేక చాలా ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఇసుక మాఫియా ఎపి నుండి తెలంగాణకు యథేచ్ఛగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్నారు. నెల రోజుల క్రితం లింగాల నుండి తెలంగాణకు తరలివెళ్తున్న ఇసుకను అడ్డుకున్నట్లు తెలిపారు. అయినా అధికారులు స్పందించకుండా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తోట నాగమల్లేశ్వరరావు, చెరుకూరు సాంబశివరావు, కొత్తపల్లి బ్రహ్మం, చెరుకూరు హైమారావు, మన్నేపల్లి వినయ్, అబ్బూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



టిడిపి నిరసన

ప్రజాశక్తి-కంచికచర్ల: కాకినాడ జిల్లా అనపర్తిలో చంద్రబాబు చేపట్టిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నందుకు నిరసనగా మండల టిడిపి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి స్థానిక చెవిటికల్లు రోడ్డు సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించి రాష్ట్ర ప్రభుత్వం అణచివేతను నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను ఎండగడుతున్న ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ అణచి వేస్తున్న జగన్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు గోరీ కట్టటానికి సిద్ధ గా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అల్లడి కోటేశ్వరరావు, మాజీ ఎంపిటిసి రొంపిచర్ల శ్యాం, నాయకులు వేమా వెంకట్రావు, అన్నదాత రామకృష్ణ, గుత్తా రత్నం, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడరూరల్:** గొల్లపూడి వన్ సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. చంద్రబాబు కాన్వాయ్ అనపర్తి వెళ్లకుండా పోలీసులే రోడ్డుపై అడ్డుగా కూర్చోడం వింతగా ఉందని టిడిపి అధ్యక్షులు నర్రా వాసు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కారుమంచి దుర్గారావు, శాఖమూరి పూర్ణ, షేక్ ఇబ్రహీమ్ తదితరులు పాల్గొన్నారు.




ధాన్యం డబ్బులు చెల్లించాలి

ప్రజాశక్తి-గంపలగూడెం: గడిచిన నవంబర్, డిసెంబర్ నెలల్లో తక్షణమే డబ్బులు వస్తే అప్పులు తీర్చాలన్న ఆరాటంతో దళారులకు ధాన్యాన్ని తెగ నమ్ముకున్న రైతుల వెతలు తీర్చాలని ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు గువ్వల సీతారామరెడ్డి కోరారు. ప్రభుత్వానికి ఆర్బికేల ద్వారా అమ్మకం చేసిన రైతులకు సైతం నేటికీ వారి అకౌంట్లో ప్రభుత్వం సొమ్మును జమ చేయలేదని తెలిపారు. ధర తక్కువైనా ఇబ్బందులు ఉన్నాయని, రైతులు దళారులకు తెగ నమ్మితే, ఆ ధాన్యాన్ని తెలివిగా ప్రభుత్వ అధికారులతో వక్రమార్గాన్ని ఏర్పాటు చేసుకొని తిరిగి దళారులు ఆ ధాన్యాన్ని ప్రభుత్వానికే విక్రయించారని తెలిపారు. రైతుల వద్ద ధాన్యాన్ని కొనాలంటే ప్రభుత్వ అధికారులు సవాలక్ష కారణాలు పెట్టి కొనలేని పరిస్థితిని ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులు నగదు జమ చేయాలని, దళారులకు అమ్మిన ధాన్యానికి నగదు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

చెట్లు నరికివేతపై టిడిపి ఆందోళన

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలో అక్రమ కలప నరికివేత, రవాణాపై టిడిపి నాయకులు శుక్రవారం నందిగామ ఆర్డిఓ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నీడనిచ్చే చెట్లను నరికేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నందిగామ నుంచి చందర్లపాడు, నందిగామ నుండి రామన్నపేట మరియు నందిగామలో ఉన్న ప్రతి రోడ్డుని వెడల్పు చేయాలని చెప్పి పదుల సంఖ్యలో చెట్లను కొట్టేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



ఎన్‌టిటిపిఎస్ లోకోషెడ్‌లో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఎన్‌టిటిపియస్ లోకోషెడ్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. బొగ్గును తరలించే క్రమంలో రైలు ఇంజన్లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో కార్మికులు భయభ్రాంతులకు లోనయ్యారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఇంజన్‌లోని కంప్రెషర్ వద్ద లీక్ అవడంతోనే మంటలు చేలరేగినట్లు అధికారులు తెలిపారు. ఇంజన్ డీజిల్‌ది కావడంతో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. ఎట్టకేలకు శ్రమపడి ఫైర్ సిబ్బంది మంటలను అ దుపులోకి తెచ్చారు. ఎవరికి ఏ ప్రమాదం జరగకపోవడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.



దాములూరులో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-నందిగామ: మహాశివరాత్రి సందర్భంగా దాములూరు కూడలి సంఘమేశ్వర స్వామి దేవాలయం వద్ద యాత్రికులు ఇబ్బందులకు గురి కాకుండా మౌళిక సదుపాయాలు మరింత కల్పిస్తామని విజయవాడ డిఎల్ పిఓ కె.చంద్రశేఖరరావు పేర్కొన్నారు. శుక్రవారం దాములూరు గ్రామంలోని దళితవాడలో మురుగు కాలవల్లో పూడికలు తీయించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచారు. సున్నం, బ్లీచింగ్ చల్లించారు. ఈ కార్యక్రమంలో దాములూరు సర్పంచ్ గాదెల రామారావు, పంచాయతీ కార్యదర్శి జీవనజ్యోతి, ఆలయ చైర్మన్ కనగాల వెంకటేశ్వరరావు, కార్యనిర్వహణాధికారి వాసిరెడ్డి భూపాల్ పాల్గొన్నారు.

గుడివాడలో చంద్రబాబు, గన్నవరం లోకేష్ పోటీ చేయాలి

- గన్నవరం ఎంఎల్ఎ వంశీ సవాల్

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్రమంతా పర్యటిస్తున్న చంద్రబాబు, నారా లోకేష్ గుడివాడలో కొడాలి నానిని, గన్నవరంలో వంశీని ఓడించడమే తమ లక్ష్యమని పదే పదే చెబుతున్నారని, వారికి ధైర్యముంటే గుడివాడలో చంద్రబాబు, గన్నవరంలో లోకేష్ పోటీ చేసి గెలవాలని గన్నవరం ఎంఎల్ఎ డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ సవాల్ విసిరారు. శుక్రవారం గన్నవరంలోని వైసిపి నియోజకవర్గ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తనకు ప్రజల మద్దతు ఉందని చంద్రబాబు చెబితే వినే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. గన్నవరం నియోజకవర్గ ప్రజలు ఎంతో తెలివైన వారిని, రాజకీయ చైతన్యం కలిగిన వారిని అన్నారు. వారికి అండగా ఉండే తనను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నిర్ణయం మేరకు వైసిపి నేతలంతా నడుచుకోవాల్సి ఉంటుందన్నారు. టిడిపి రాష్ట్ర నేత పట్టాభి గన్నవరం వస్తే తానేంటో తెలుస్తుందన్నారు. సంకల్పసిద్ధి వ్యవహారంలో తన పాత్ర ఉందని ఆరోపించిన పట్టాభికి లాయర్ నోటీసులు పంపినా స్పందించలేదని, దీంతో కోర్టులో పరువు నష్టం దావా వేశానని అన్నారు. శుక్రవారం కోర్టుకు వెళ్లి మెజిస్ట్రేట్ వద్ద స్టేట్‌మెంట్ రికార్డు చేయించినట్లు తెలిపారు. వచ్చేనెల మూడో తేదీకి కేసును వాయిదా వేశారని, ఆ రోజున పట్టాభి కోర్టుకు రావాల్సి ఉంటుందని అన్నారు. ఎంఎల్‌సి బచ్చుల అర్జునుడు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఆయనకు కోర్టు నోటీసులు పంపలేదన్నారు.





విద్యార్థి మృతి బాధాకరం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా యూనివర్సిటీలో ఎంసిఏ చదువుతూ బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మరణించిన చల్లపల్లి కి చెందిన విద్యార్థి గణేష్ సంస్మరణ సభ యూనివర్సిటీ లో శుక్రవారం జరిగింది. గణేష్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఉపకులపతి కే. రామ మోహనరావు మాట్లాడుతూ మంచి భవిష్యత్ గల విద్యార్థి రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధకర మన్నారు. గణేష్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామిరెడ్డి మాట్లాడుతూ జరిగిన సంఘటన బాధాకరమన్నారు. ఈ సంస్మరణ సభలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మారుతీ, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కిరణ్ కుమార్, ఇతర విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని మరణించిన విద్యార్థి గణేష్ కు నివాళులు అర్పించారు.

క్షతగాత్రులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మోపిదేవి : వంట గ్యాస్ లీకైన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షత గాత్రులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు సాయమందించారు. మోపిదేవి మండల పరిధిలోని పెదకళ్ళేపల్లి గ్రామానికి చెందిన పేరం పోతురాజు, పేరం వెంకటేశ్వరరావు సోదరులు వంట మేస్త్రీ గా జీవనం సాగిస్తున్నారు. గత కొద్ది రోజుల క్రితం వంట చేస్తుండగా వంట గ్యాస్ లీకైన ప్రమాదంలో ఇరువురికీ తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చిన పోతురాజు, వెంకటేశ్వరరావు లను అవనిగడ్డ శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు పరామర్శించారు. పార్టీ నేతలు సమకూర్చిన నగదు రూ. 25 వేలను సింహాద్రి వారికి అందించారు. ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.యస్ ఛైర్ పర్సన్ అరజా లక్ష్మీ తులసి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కన్వీనర్ గండు దుర్గారావు, సీనియర్ నేత తోట కష్ణాంజనేయులు, మాజీ సర్పంచ్ అరజా వెంకట సుబ్బారావు, తైలం బ్రహ్మరాజు, అరజా చలపతిరావు, చెన్నకేశవులు నాని పాల్గొన్నారు.

'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-చల్లపల్లి : పట్టాలు ఇచ్చారు నివేసి స్థలాలు ఎక్కడా అని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబును గ్రామస్తులు నిలదీశారు. చల్లపల్లి మండలం ఆముదార్లంకలంక సచివాలయం పరిధిలో సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గ్రామంలో సిసి రోడ్లు లేవని, ఎస్సీ కాలనీలో మంచినీటి గ్రామస్తులు ఏ కరువు పెట్టారు. సమస్యలు త్వరలో పరిష్కారం చేస్తానని ఎంఎల్ఎ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నడకుదుటి ఆదిలక్ష్మి, గ్రామ ప్రముఖులు నడకుదుటి.శ్రీనివాస్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ, కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయాలని వినతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి. పవన్‌కుమార్‌పై పోలీసులు అమానుషమైన దాడికి పాల్పడిన మచిలీపట్నం ఆర్‌పేట ఎస్ఐ జీ. వాసు, దానికి సహకరించిన నలుగురు కానిస్టేబుళ్లను వెంటనే సస్పెండ్ చేయాలని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం కష్ణాజిల్లా సూపరెంటెండెంట్ ఆఫ్ పోలీస్ వారి స్పందన అధికారికి సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీలు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం, కొడాలి శర్మ, సిపిఐ నియోజకవర్గ నాయకులు లింగం ఫిలిప్, మోదుమూడి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి కే చంద్రశేఖర్, సిఐటియు మచిలీపట్నం నగర కార్యదర్శి సిహెచ్ జయరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ సమరం, ఐద్వా నగర కార్యదర్శి కొడాలి. సుజాత, ఆవాజ్ కమిటీ నాయకులు ఎండి యూనస్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

శివరాత్రికి భారీ బందోబస్తు : డిఎస్‌పి

ప్రజాశక్తి-మోపిదేవి : మహాశివరాత్రిని పురస్కరించుకొని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అవనిగడ్డ డి.ఎస్.పి మహబూబ్ బాషా తెలిపారు. ఆయన పెదకళ్లేపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మహాశివరాత్రిని పరిష్కరిం చుకొని దక్షిణకాశిగా పేరొందిన పెదకళ్ళేపల్లి పెద్ద ఎత్తున భక్తులు తరలిరానుండడంతో శ్రీ దుర్గా నాగేశ్వర స్వామి ఆలయం వద్ద కష్టానది ఒడ్డున స్నానాల ఘాటు వద్ద, ప్రధాన సెంటర్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముగ్గురు సిఐలు, 350 మంది స్టాఫ్, 90 మంది మహిళా కానిస్టేబులు ఎంపీవోస్ తో కలిపి 500 మంది సిబ్బంది ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మంగళాపురం నుంచి వచ్చే వాహనాలకు మంగళాపురం వద్ద పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు, చల్లపల్లి,మోపిదేవి వైపు నుండి వచ్చే వాహనాలకు ఘాట్ వద్ద పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాలలోనే పార్కింగ్ చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎక్కడ కూడా రోడ్ల ప్రక్కన ఎక్కడపడితే అక్కడ వాహనాలను, బైకులను నిలపరాదని, స్నానాల ఘాటు వద్ద సేఫ్టీ సెక్యూరిటీ సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఘాట్ వద్ద జల్లు స్నానాలు, గజ ఈతగాళ్లు, ఐరన్ మెస్సులను సేఫ్టీ పరంగా ఏర్పాటు చేశామన్నారు. భక్తులు ఘాట్లలోనే స్నానాలు చేయాలని, భక్తులు ఆభరణాలు, వారి వారి సామాగ్రిని వారి భద్రపరచుకోవాలని సూచించారు. మఫ్టీలో సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని దేవాలయం దగ్గర లోపల, భయట భారికేట్లు కట్టి అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. భక్తులు ఏర్పాటు చేసిన క్యూలైన్లో వెళ్లి స్వామివారిని దర్శించుకుని పోలీసులకు సహకరించాలని కోరారు. ఏదైనా సమాచారం కొరకు దేవాలయం వద్ద పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు డిఎస్‌పి తెలిపారు.

ప్రతి కార్మికుడికీ గుర్తింపు కార్డుకు చర్యలు

- కార్మిక శాఖ సహాయ అధికారి రత్నకుమారి

ప్రజాశక్తి - విజయవాడరూరల్ : జిల్లా వ్యాప్తంగా కార్మికులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని జిల్లా కార్మిక శాఖ ఎన్‌టిఆర్‌జిల్లా సహాయ అధికారి రత్నకుమారి అన్నారు. ఇండియా లేబర్ లైన్ ఆధ్వర్యంలో శుక్రవారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ నేతృత్వంలో గొల్లపూడి స్టీల్ మార్కెట్ పరిధిలో చుట్టుపక్కల వివిధ షాపుల్లో పనిచేస్తున్న ముఠా కార్మికులతో ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో రత్నకుమారి మాట్లాడుతూ జగనన్న బీమా పథకంలో రిజిస్టరైన ప్రతి కార్మికుడికి తప్పనిసరిగా లేబర్ కార్డు అవసరమన్నారు. ఇండియన్ లేబర్ లైన్ ఫీల్డ్ మొబైలైజర్ ఈశ్వర్ మాట్లాడుతూ ఆపద, అవసరాల్లో ఉన్న కార్మికులకు ఇండియన్ లేబర్ హెల్ప్‌లైన్ నెంబర్ 18008339020 అండగా ఉంటుందన్నారు. గుంటూరు జిల్లా ఫీల్డ్ మొబిలైజర్ సురేష్ మాట్లాడుతూ దళిత బహుజన రిసోర్స్ సెంటర్ 20 ఏళ్లుగా మహిళలు, పిల్లలు, ప్రత్యేకంగా దళితుల కోసం పనిచేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో ఇండియా లేబర్ లైన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఏ.మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



డివైడర్‌ను ఢీకొన్న వ్యాను : ఇద్దరు మృతి

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలం వేలేరు వద్ద జాతీయ రహదారిపై ఏలూరు నుంచి గన్నవరం వైపుకి 24 మంది కూలీలతో వస్తున్న బొలెరో వ్యాను డివైడర్ ను ఢీకొనడంతో కూలీల మేస్త్రి కొప్పుర ఈశ్వరరావు అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. శుక్రవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. 24 మంది కూలీలలో ఒకరికి తీవ్ర గాయాలవ్వడంతో ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కూలీ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి : గన్నవరం మండలం దావాజిగూడెం రోడ్డు లో ఉంగుటూరు వెళ్ళే ప్రధాన రహదారి వద్ద బైక్ అదుపు తప్పి గోతులో పడి తరిగొప్పుల గ్రామానికి చెందిన మట్ట విజయ్ కు మార్ అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి విక్రయదారుల అరెస్టు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు చిలకలపూడి సిఐ రాజశేఖర్ తెలిపారు. చిలకలపూడి పోలీసు స్టేషనులో శనివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఈడేపల్లిలో గంజాయి అమ్మకం జరుగుతుందని, పెడన నుండి ఒక వ్యక్తి కొనేందుకు మట్ట భార్గవ్ వస్తున్నాడన్న పక్కా సమాచారంతో పోలీసులు ప్రకారం అక్కడికి చేరుకున్నారన్నారు. గంజాయి అమ్మేందుకు వచ్చిన ఈడేపల్లికు చెందిన పెరవలి శరత్, నవీన్ మిట్టల్ కాలనీకు చెందిన సింగంశెట్టి సాయి గోపీచంద్‌లను అరెస్ట్ చేశామని చెప్పారు. వారి వద్ద నుండి 2 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీని విలువ హోల్ సేలుగా రూ. 30వేలు ఉంటుందన్నారు. అయితే వీరు చిన్న చిన్న 50 గ్రాముల ప్యాకెట్లుగా చేసి ప్యాకెట్టు రూ 500 లకు అమ్ముతారని విచారణలో వెల్లడైందన్నారు. అమ్మకానికి వచ్చిన నిందితులిద్దరూ గతంలోనే గంజాయి విక్రయిస్తూ అరెస్ట్ అయ్యారని తెలిపారు. గంజాయి కొనుగోళ్ళు, అమ్మకాలు, వాడకంపై నగరంలో నిఘా ఎక్కువగా ఉందన్నారు. గంజాయి కేసులలో బెయిలు రావటం కష్టమని, ఎవరూ దాని జోలికి పోవద్దని ఈ సందర్భంగా చిలకలపూడి సీఐ హెచ్చరించారు.

రేషన్ బియ్యం పట్టివేత



ప్రజాశక్తి-పెడన పట్టణంలోని మూడో వార్డు కొత్తపేటలో జవ్వాజి నాగు ఇంటిలో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని వాహనంలోకి రవాణా చేస్తుండగా అధికారులు పట్టుకున్నారు. తహశీల్దార్ ఆదేశాల మేరకు పట్టణ ఆర్ఐ ఆధ్వర్యంలో వీటిని స్వాధీనం చేసుకున్నారు. సంఘటన స్థలంలో ఎస్ఐ రవిచంద్ర తో పాటు రెవెన్యూ అధికా రులు విచారణ చేస్తున్నారు. పట్టుబడిన అక్రమ రేషన్ సుమారుగా 100 టన్నులు పైగా ఉండవచ్చునని అధికారం తెలిపారు.

రెడ్‌క్రాస్ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - మోపిదేవి : రెడ్‌క్రాస్ కష్ణాజిల్లా శాఖ సేవలు ప్రశంసనీయం అని మోపిదేవి వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతా రామాంజనేయులు అన్నారు. రెడ్ క్రాస్ జిల్లా శాఖ సహకారంతో మోపిదేవి రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో పెద్ద కళ్లేపల్లిలో పారిశుధ్య కార్మికులకు హైజినిక్ కిట్స్, మాస్కులు అందచేశారు. వీఆర్వో, రెడ్ క్రాస్ సభ్యులు రమణ సహాయంతో స్వెటర్లు అందచేశారు. వైస్ ఎంపీపీ సీతా రామాంజనేయులు, గ్రామ ప్రముఖులు అరజా కిరణ్ కాంత్ చేతులమీదుగా పారిశుధ్య కార్మికులకు అందచేశారు. రెడ్ క్రాస్ మోపిదేవి శాఖ ఛైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు, ఉపాధ్యక్షులు రిమ్మనపూడి సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ కందుల సీతారామయ్య, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-పెడన : గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన పెడన పట్టణంలో జరిగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్లు, గృహసారథుల శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పెడన మున్సిపల్ ఛైర్పర్సన్ బళ్ళ జ్యోత్స్నా రాణి గంగయ్య, పెడన సచివాలయం కన్వీనర్ మతిన్ ఖాన్, వైసీపీ పట్టణ అధ్యక్షులు బందారు మాలికార్జునరావు పేర్కొన్నారు. పట్టణంలోని సచివాలయాలలో వైసిపి సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్లు బళ్ళ గంగయ్య, మెట్లగోపి, రాహేతున్నీసా, బాబూలాల్, కటకం నాగ కుమార్, తిప్పా లక్ష్మీనరసమ్మ పాల్గొన్నారు.

నూతన ఆలోచనలకు శాస్త్రీయ పరిజ్ఞానం దోహదం

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: శాస్త్ర సాంకేతిక వైద్య రంగాలలో విద్యార్థులకు ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. పటమట కోనేరు బసవపున్నయ్య చౌదరి బాలుర పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలల జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను శుక్రవారం కలెక్టర్ ప్రారంభించారు. విద్యార్థులు రూపొందించిన సైన్స్ పరికరాలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి కల్పించేలా సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకుని ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యారంగంలో రాణించాలన్నారు. జిల్లా విద్యా శాఖాధికారిని సివి రేణుక మట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాకు చెందిన 170 ప్రభుత్వ పాఠశాలలో ప్రదర్శనలు నిర్వహించడం జరిగిందని, వాటిలో మండల స్థాయి నుండి 5 ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. మండల స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన 85 ప్రాజెక్టులను జిల్లా స్థాయి ఎగ్జిబిషన్లు ప్రదర్శిస్తున్నారని వీటిలో 10 అత్యుత్తమ ప్రదర్శనలను ఈ నెల 27,28 తేదిలలో రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. ఈ



కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటి మేయర్ బెల్లం దుర్గ, ఏపి ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ పి.గౌతమ్‌రెడ్డి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ టి.శ్రీకాంత్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జమల పూర్ణమ్మ, డిప్యూటి డిఇవో గౌరి శంకర్, పాఠశాలల ఉపతనిఖీ అధికారి రవికుమార్, జిల్లా సైన్స్ అధికారి హుస్సేన్, ఏపిసి మహేశ్వరరావు, జడ్పి హైస్కూల్ హెచ్‌ఎం ప్రేమసాగర్ పాల్గొన్నారు.



రథోత్సవం బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

19న కెనాల్ రోడ్డులో రథోత్సవం

ప్రజాశక్తి-వన్‌టౌన్: మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 19వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు వన్‌టౌన్ కెనాల్ రోడ్డులో శ్రీ కన్యకాపరమేశ్వరీ అన్నసత్రం కమిటీ ఆధ్వర్యంలో రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం శ్రీ కన్యకాపరమేశ్వరీ అన్నసత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నసత్రం కమిటీ అధ్యక్షులు బచ్చు వెంకట లక్ష్మీ వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి బయన శ్రీరాజేష్ మాట్లాడుతూ రథోత్సవాన్ని విజయవాడ పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా ప్రారంభిస్తారని తెలిపారు. విశిష్ట అతిథులుగా దేవాదాయ మంత్రి కొట్టు సత్యనారాయణ, శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు, గద్దె రామ్మోహనరావు, విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, దుర్గగుడి ఈవో డి.భ్రమరాంబ తదితరులు పాల్గొంటారని చెప్పారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు వల్లంకొండ వీరముని బ్రహ్మానందరావు, వల్లంకొండ ప్రసాద్, మట్టా వెంకట సుబ్బారావు, డోగిపర్తి శంకరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రథోత్సవం బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి-గంపలగూడెం: పాఠశాలలో విద్యార్థుల ప్రతిభతో పాటు



ఉపాధ్యాయుల పనితీరు సమర్థవంతంగా ఉన్నట్లు గంపలగూడెం విద్యాశాఖ అధికారి బి.సోమశేఖర్‌నాయక్ తెలిపారు. శుక్రవారం గొల్లపూడి గ్రామంలోని ఎంపియుపి పాఠశాలను సందర్శించి, తనిఖీ చేశారు. తనిఖీలో ఆయా పనుల తీరు బాగున్నట్లు ఆయన తెలిపారు. లెసన్ ప్లాన్, మధ్యాహ్నం భోజనం రికార్డుల పరిస్థితి సక్రమంగా ఉన్నట్లు తెలిపారు. విద్యార్థులతో సహబంతి చేసి సంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం హెచ్.లక్ష్మి పాల్గొన్నారు.

భూ హక్కు సర్వేపై గ్రామసభ

ప్రజాశక్తి-గంపలగూడెం: అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించి రైతులకు అండగా ఉండాలని గంపలగూడెం సర్పంచ్



కోట పుల్లమ్మ కోరారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదుట వైఎస్‌ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు సర్వేపై గ్రామసభ గ్రామపంచాయతీ ఈవో గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించే విధంగా ప్రయత్నం చేయాలని, సత్వరమే సర్వేను పూర్తిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ విస్తరణ అధికారి దాకరపు బాబురావు, గ్రామ రెవెన్యూ అధికారి మాతంగి ప్రతాప్, సర్వేయర్లు గోపీనాథ్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

యుపిహెచ్‌సి అధికారిగా శ్రావ్యపూర్ణిమ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి పట్టణంలోని ముత్యాలమ్మ చెరువు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ అధికారిగా శ్రీకంఠం



శ్రావ్య పూర్ణిమ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కొండపల్లికి చెందిన శ్రావ్య పూర్ణిమ 2022లో ఉత్తరప్రదేశ్ లక్నో రామ మనోహర లోహియా అవధి యూనివర్సిటీలో ఎంబీబీఎస్ పూర్తి చేసి పీజీకి సిద్దమవుతున్నారు. శ్రావ్య పూర్ణిమ టాలెంట్ హైస్కూల్‌లోనే కేజీ నుండి పదవ తరగతి వరకు విద్యాభ్యాసం చేశారు. స్థానిక టాలెంట్ హైస్కూల్ విద్యాసంస్థ అధినేత ఎస్‌విఎస్-ఎస్‌ఎస్ ప్రసాద్, హైస్కూల్ హెచ్‌ఎం ఆండాళ్ల కుమార్తె శ్రావ్య పూర్ణిమ కావడం విశేషం.

8న వేగా జ్యూయలరీ స్టోర్ ప్రారంభం




ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: రెండు దశాబ్దాల క్రితం విజయవాడలో ఒక చిన్న జ్యూయలరీ షాప్‌గా ప్రారంభమైన తమ ప్రయాణం నేడు మరో అడుగు ముందుకేసిందని వేగా జ్యూయలరీ అధినేతలు వి.నవీన్‌కుమార్, సుధాకర్ తెలిపారు. లబ్బీపేటలో నూతనంగా నిర్మిస్తున్న వేగా జ్యూయలరీ నూతన స్టోర్‌ను మార్చి 8న ప్రముఖ సినీనటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 20 ఏళ్లుగా తమ కస్టమర్లు చూపించిన అభిమానం, నమ్మకం వేగా జ్యూయలరీను గొప్ప స్థాయిలో నిలిపిందన్నారు. ప్రచారంలో భాగంగా బాలకృష్ణతో పాటు ప్రజ్ఞ జైస్వాల్, సంజన ఆనంద్‌లతో శ్రేయాస్ మీడియా ఆధ్వర్యంలో రెండు యాడ్ ఫిలిమ్స్ నిర్మించామన్నారు. తమ ఆభరణాలు తెలుగు రాజసాన్ని, సంప్రదాయాన్ని ఉట్టిపడేలా తీర్చిదిద్దామన్నారు. ఇదే తమను ఇతరులకన్నా ప్రత్యేకంగా నిలబెట్టి ప్రతి తెలుగింటి మహిళల మనసులు గెలుచుకునేలా చేశాయన్నారు. ముఖ్యంగా వివాహ వేడుకకు కావాల్సిన ఆభరణాలకు సంబంధించి ఎక్స్‌క్లూజీవ్ గోల్డ్ అండ్ డైమండ్ జ్యూయలరీ, కళాత్మకమైన డిజైన్స్ మరెక్కడా దొరకని కలెక్షన్స్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. త్వరలో దేశంలోని అన్ని ప్రధాన నగరాలతో పాటు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో ఎక్స్‌క్లూజివ్ బ్రాండ్ స్టోర్స్‌ని ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు.

విద్యార్థులకు నేత్ర, దంత పరీక్షలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక చిట్టినగర్‌లోని సెయింట్ థామస్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులకు నేత్ర, దంత పరీక్షలు శుక్రవారం పాఠశాలలో నిర్వహించారు. విజయవాడ వాకర్స్ అసోసియేషన్ మహిళ విభాగం ఆధ్వర్యంలో సెయింట్ థామస్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులందరికీ మాక్సివిజన్ హాస్పిటల్ వారిచే కంటి పరీక్షలు, హాసిని హాస్పిటల్ వారిచే దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజు డేవిడ్ దొంతులూరి మాట్లాడుతూ విద్యార్థులు నేత్రాలు, దంతాలను పరిరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రామకష్ణ, ముసునూరి కిరణ్, విజయవాడ వాకర్ అసోసియేషన్ మహిళా విభాగ ప్రెసిడెంట్ పానుగంటి లలితారాణి, సెక్రటరీ టి.నాగలక్ష్మి, కోశాధికారి కె.అరుణ, వాకర్స్ అసోసియేషన్ డిస్ట్రిక్ట్ ట్రెజరర్ కె.సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

కేశినేని వెంకయ్య సేవలు అమూల్యం

ప్రజాశక్తి-వన్‌టౌన్: టిడిపి విజయవాడ ప్రథమ కన్వీనర్‌గా కేశినేని వెంకయ్య అందించిన సేవలు అమూల్యమని టిడిపి రాష్ట్ర



మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫతావుల్లా అన్నారు. శుక్రవారం కేశినేని వెంకయ్య వర్ధంతి కార్యక్రమం వన్‌టౌన్ గణపతిరావు రోడ్డులోని మొహమ్మద్ ఫతావుల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఫతావుల్లా మాట్లాడుతూ వెంకయ్య అడుగుజాడల్లో నడుస్తూ కేశినేని శివనాథ్ (చిన్ని) అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటూ అటు పేద ప్రజలకు ఇటు టిడిపి కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అన్సార్, మైనార్టీ సెల్ కార్యదర్శి జాహిద్, అబ్దుల్ ఖయ్యూం, అబ్బాస్, మిథున్, జావీద్, రైహాన్ పాల్గొన్నారు.

దుర్గామల్లేశ్వరస్వామికి పట్టు వస్త్రాల బహూకరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: మహాశివరాత్రిని పురస్కరించుకొని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్లకు శ్రీ శివభక్త మార్కండేయ వంశీకులు శుక్రవారం చేనేత పట్టు వస్త్రాలను బహూకరించారు. మంగళగిరిలో భక్త మార్కండేయ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేనేత మగ్గాలపై వారం రోజుల పాటు ఈ వస్త్రాలను ప్రత్యేకంగా తయారు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా జరిగే శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవానికి శివభక్త మార్కండేయ వంశీకులు చేనేత పట్టు వస్త్రాలు సమర్పించటం ఆనవాయితీగా వస్తోంది. ఈ సంవత్సరం ప్రధాన కైంకర్య పరులుగా మార్కండేయ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, రాధా దంపతులు, మార్కండేయ ట్రస్ట్ చైర్మన్ హైకోర్టు ఆర్బిటరేటర్ దామర్ల వెంకట నరసింహంలు చేనేత వస్త్ర నివేదన చేశారు. వారికి దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వహణాధికారి దర్భాముళ్ళ భ్రమరాంబ ఆలయ



మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైదిక కమిటీ సభ్యులు ఆర్.శ్రీనివాస శాస్త్రి, మంగళగిరి చేనేత ప్రముఖులు అందే నాగప్రసాద్, దామర్ల కుబేరస్వామి తదితరులు పాల్గొన్నారు.



తోపుడు బండ్లు పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ: కృష్ణలంక 22వ డివిజన్‌లో ఆరు నిరుపేద కుటుంబాలకు వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ ఆర్థిక సహకారంతో తోపుడుబండ్లను పంపిణీ చేశారు. శుక్రవారం డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో రూ.1.50 లక్షల విలువ కల్గిన రెండు ఇస్త్రీ బండ్లు, రెండు తోపుడుబండ్లు, ఒక బడ్డీ కొట్టు, ఒక టిఫిన్ బండి పేదలకు అందజేశారు. రానున్న కాలంలో పేద కుటుంబాలను తన వంతుగా ఆదుకుంటానని అవినాష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు అందుబాటులో బిఎల్‌ఒలు

ప్రజాశక్తి-విజయవాడరూరల్

విజయవాడ రూరల్ గ్రామాల్లో ఈ నెల 19న బిఎల్‌ఒలు తమ పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంటారని తహశీల్దార్ పి.జాహ్నవి తెలిపారు. ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం, పేరు నమోదు కోసం ఫారం 6ను, తొలగింపు కోసం ఫారం 7ను, మార్పు కోసం ఫారం 8ను సమర్పించాలని ఆమె సూచించారు.

మామిడి తోటల పరిశీలన

ప్రజాశక్తి-వత్సవాయి

ఉద్యానవన శాఖ అధికారులు శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో మామిడి తోటలను పరిశీలించారు. మంగొల్లు, గోపినేనిపాలెం, లింగాల, వత్సవాయి గ్రామాల్లో తోటలను ఉద్యానవన శాఖ అధికారి వర్ధినికుమారి పరిశీలించారు. సకాలంలో నీరు పెట్టడంతో పాటు మందులను పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. కాయపాకానికి రాకముందే రంగు మారి రాలిపోయే అవకాశం ఉన్నందున ప్లానో ఫిక్స్ నందిని పిచికారి చేసుకోవాలని తెలిపారు.

రైల్వేగేటు మూసివేత

ప్రజాశక్తి-వత్సవాయి: మక్కపేట-భీమవరం గ్రామాల మధ్య ఉన్న రైల్వే గేటు నాలుగు రోజుల పాటు మూసివేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ సెక్షన్ ఇంజనీర్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన పత్రాన్ని ఎస్‌ఐ అభిమన్యుకు అందజేశారు. ప్రయాణికులు, వాహనదారులు సహకరించాలని కోరారు.

ఇంటర్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

- కృష్ణా కలెక్టర్ రంజిత్ బాషా ఆదేశం

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా) : జిల్లాలో మార్చి 15 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు నిర్వహించు ఇంటర్మీడియేట్ పబ్లిక్ పరీక్షలకు పటిష్టవంతమైన ఏర్పాట్లు చేయాలని, అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం తన చాంబర్లో ఆయన ఇంటర్మీడియేట్ బోర్డు, వివిధ శాఖాధికారులతో ఇంటర్మీడియేట్ పరీక్షల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు ఉ.9 గం.ల నుంచి 12 గం.ల వరకు అదేవిధంగా మ.2 గం.ల నుంచి సా.5 గం.ల వరకు రెండు దశల్లో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు జరుగుతాయని చెప్పారు. పరీక్షలకు ఎలాంటి అవాంతరాలు రాకుండా సజావుగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణకు నియమింపబడిన ప్రతి అధికారి, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వారికి కేటాయించిన విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడటంతో పాటు తాగునీరు, ఫర్నీచర్ వంటి మౌలిక వసతులను కల్పించాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, నిబంధనల ప్రకారం పరీక్షకు హాజరయ్యే విద్యార్థులతో పాటు సిబ్బంది వద్ద మొబైల్ ఫోన్లు ఉండకూడదని అధికారులకు సూచించారు. ఈ విషయంలో విద్యార్థులు పరీక్షా కేంద్రాల వద్దకు మొబైల్ ఫోన్లను తీసుకురాకుండా ముందుగానే అప్రమత్తం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, అర్ ఐఓ పి.రవికుమార్, డిఆర్డిఏ పీడీ ప్రసాద్, జిల్లా ప్రజా రవాణాధికారి నాగేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

20న మచిలీపట్నంలో సైన్స్‌ఫేర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఈ నెల 20వ తేది సోమవారం స్థానిక లేడియాంప్తిల్ ప్రభుత్వ బాలకోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా సైన్స్ అధికారి జాకిర్ అహ్మద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 9.30 గంటలకు సైన్స్ ఫేర్ ప్రారంభ కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని తెలిపారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ అధ్యాపకులు

డిగ్రీ కళాశాలలో రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. శుక్రవారం కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం అధిపతి రాజనాల అంకారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ కళాశాలల నుండి 60 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ చూపి మొదటి స్థానంలో నిలిచిన అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల కు చెందిన ఆర్ నీతు మొదటి బహుమతిగా 2116 రూపాయలు గెలుచుకోగా, ఏ వి ఆర్ కళాశాలకు చెందిన టీ భార్గవి ద్వితీయ స్థానం సాధించి 11 16 లా బహుమతి, ఎస్సీఎల్ కళాశాలకు చెందిన ఏ మనోహర్ తతీయ బహుమతి కింద రూ 516 సాధించారు. ఈ టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ఆర్టీసీ పే షన్ సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు సమాయత్తమయ్యేలా ఈ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించిన వాణిజ్య శాస్త్ర విభాగం అధ్యాపకులు అందర్నీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఉమారాణి కళాశాల అధ్యాపకులు ప్రశంసించారు.

త్వరలో మాల్ అండ్ మల్టీఫెక్స్ ప్రారంభం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నంలో త్వరలో మాల్ అండ్ మల్టిఫెక్స్ ప్రారంభిస్తున్నట్లు 'వరం' సివిల్ వర్క్స్ ఎండి జాల్లు రామ్ నితీష్ తెలిపారు. శుక్రవారం మల్టిఫెక్స్ ప్రాంగణంలో నిర్వహిం చిన విలేఖర్ల సమావేశంలో రామ్ నితీష్ మాట్లాడుతూ అత్యంత నూతన టెక్నాలజీతో బహుళ అంతస్తుల మాల్ అండ్ మల్టిఫెక్స్ నిర్మిస్తామన్నారు. .బందరు నగర ప్రజలకు అధునాతన సౌకర్యాలతో ,3 స్క్రీన్స్ తో సకల సదుపాయాలతో వరం కన్స్ట్రక్షన్ ఆంధ్ర ప్రదేశ్ లో ఎక్కడా లేని విధంగా 3 స్క్రీన్స్ తో మొత్తం 900 మంది ఆహ్లాదంగా సినిమా వీక్షించే విధంగా సకల హంగులతో, అందరికీ అందుబాటు ధరల్లో కుటుంబం యావత్తు ఆనందంగా గడిపే విధంగా ఈ మాల్ లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. 140 కోట్ల వ్యయంతో, ఆధునిక వసతులతో నిర్మిస్తున్న మల్టీ ప్లెక్స్ రాబోయే ఉగాది నాటికి నగర ప్రజలకు అందుబాటులో ఉంచాలనే కషి చేస్తున్నామన్నారు.



కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : కౌలు రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కౌలు రైతు సంఘం నాయకులు శివ నాగేంద్ర, వెంకట రామయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం వారు పమిడిముక్కల మండంలోని వీరంకిలాకు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు, కౌలు రైతులకు ధాన్యం డబ్బులు వెంటనే చెల్లించాలని, మినుము పండించిన పంటకు కూడా గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ధాన్యాన్ని అమ్మి రెండు నెలలు గడుస్తున్నా ఇంతరవకు డబ్బులు రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఉద్యోగి మృతిపై పోస్టల్ ఆఫీసు వద్ద నిరసన


ప్రజాశక్తి - మచిలీపట్నంఅర్బన్ : అసాధ్యమైన టార్గెట్లు, అధికారుల ఒత్తిడికి ఓ పోస్టల్ ఉద్యోగి బలయ్యాడని పోస్టల్ ఉద్యోగ సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మచిలీపట్నం పోస్టల్ జెసిఎ నాయకులు శుక్రవారం పోస్టల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పోస్టల్ డెపార్ట్మెంట్ నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించటం కొరకు అధికారులు పోస్టల్ ఉద్యోగులను తీవ్రంగా ఒత్తిడికి గురి చేయటంతో ఎంపిఎం పోస్టల్ డివిజనులో ఉద్యోగి మరణం చోటు చేసుకుందన్నారు. ఈ నెల 16 వ తేదిన జనవరి నెల టార్గెట్లను సాధించని పోస్టల్ ఉద్యోగులకు కారణాలు తెలపాలని అధికారులు తీవ్ర ఒత్తిడికి గురి చేశారన్నారు. మచిలీపట్నం పోస్టల్ అధికారుల తీవ్ర ఒత్తిడికి గురై ఉద్యోగి సుంకర రవి ప్రసాద్ ఇంటివద్ద గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ప్రసాద్ మరణం కేవలం అసాధ్యమైన, అశాస్త్రీయమైన టార్గెట్లను విధించటం, వాటి సాధనకై ఉద్యోగులను అధికారులు తీవ్ర ఒత్తిడికి గురి చేయటమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఉద్యోగ సంఘ నాయకులు, జెఎసి నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మార్చి 22న టిడ్కో ఇళ్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ : మల్లాయిపాలెం లేఅవుట్ లోని టిడ్కో ఫ్లాట్ల లబ్ధిదారులకు మార్చి 22వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఫ్లాట్లను అప్పగించి గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మురళీకష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి మార్చి 22వ తేదీన పర్యటనపై ఇప్పటికే సమాచారం వచ్చిందన్నారు. టిడ్కో ఫ్లాట్లతో పాటుగా జగనన్న హౌసింగ్ కాలనీలోని ఇళ్లలో కూడా గహప్రవేశ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతంగా జరిగేలా సచివాలయ ఉద్యోగులు క్షేత్రస్థాయిలో అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటు న్నారన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి "బెరాకా మినిస్ట్రీస్ అధినేత బిఎస్ కిరణ్ పాల్ రూ.25000 ఆర్థిక సహాయాన్ని చెక్ రూపంలో శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. మచిలీపట్నం డ్రైవర్స్ కాలనీ లో నివాసం ఉంటున్న మిరియల అద్భుతలీలా భర్త హొటల్ లో రోజు కూలి పని చేసుకుంటూ, వారి పిల్లలు ఇద్దరని చదివించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తన భర్త కు గత సంవత్సరం నుండి నోటి క్యాన్సర్ బారిన పడగా మూడు నెలలు క్రిందట ఆపరేషన్ చేయించారు. కుటుంబ పోషణ బారంగా మారడంతో మచిలీపట్నంలోని బెరాకా మినిస్ట్రీస్ వారిని కలసి పరిస్థితి విన్నవించగా వారు వెంటనే స్పందించి తమ కుటుంబానికి ఆర్థిక సహాయం కింద చెక్ ను అందించారు.



గృహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు పేదలందరికి జగనన్న గృహ నిర్మాణ పథకం, పనుల ప్రక్రియను వేగవంతంగా యుద్ధ ప్రాతిపదికన చేసి త్వరితగతిన లక్ష్యాన్ని అధిగమించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన మండల స్థాయి వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పాల్గొన్నారు. ఈ సమావేశంలో గహ నిర్మాణం, ప్రాధాన్యత భవనాలు, గడప గడపకు మన ప్రభుత్వం, కొనసాగుతున్న అన్ని ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాలపై ఆయన విస్తతంగా సమీక్షించారు. జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలన్నారు. జిల్లాలోని మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోని లే అవుట్లలో గహ నిర్మాణ పనుల పురోగతిపై కలెక్టర్ మండలవారిగా ఒక్కొక్కరిని అడిగి సమాచారం తెలుసుకున్నారు. లక్ష్య సాధన కోసం మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ప్రత్యేక దష్టి సారించి ప్రతి వారం ప్రగతి నివేదికలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఇంఛార్జి పిడి జీవి సూర్యనారాయణ, డి ఆర్ డి ఎ, మెప్మా పి డి బీ ఎస్ ప్రసాద్ హాజరయ్యారు.

జాతీయ స్టాంపుల ప్రదర్శనలో పతకాలు

ప్రజాశక్తి-పెడన : జాతీయస్థాయిలో నిర్వహించిన స్టాంపుల ప్రదర్శనలో పెడన మండలం దావోజి పాలెం గ్రామానికి చెందిన పుట్టి నాగలక్ష్మికి మరో రెండు కాంస్య పతకాలు లభించాయి. ఈ నెల 11 నుండి 15 వరకూ ఐదు రోజుల పాటు జాతీయ స్టాంపుల ప్రదర్శన అమత్ పెక్స్ 2023 న్యూ ఢిల్లీ లో జరిగింది. ఇందులో భాగంగా స్టాంపుల



విశ్లేషణ సాహిత్య విభాగంలో కూడా పోటి జరిగింది. ఈ విభాగంలో ప్రముఖ రచయిత్రి ఫిలాటెలిస్ట్ పుట్టి నాగలక్ష్మి కి రెండు కాంస్య పతకాలు లభించాయి. ఆమె రచించిన స్టాంపుల్లో మహాత్ముడు గ్రంథం సంచిక అంతర్జాల పత్రిక లో ప్రచురించిన స్టాంపుల్లో మహిళామూర్తులు వ్యాసాల సంకలనానికి ఈ పతాకాలు లభించాయి.

అవనిగడ్డ పంచాయతీ పాలకవర్గం విజయోత్సవం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం పంచాయతీ కార్యాలయం వద్ద విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కేక్ కట్ చేసి పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించడంతోపాటు పాలకవర్గ సభ్యులంతా ఐక్యతతో అవనిగడ్డ అభివద్ధికి కషి చేయాలని ఎంఎల్ఎ సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గో రుముచ్చు ఉమా జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ ఉప సర్పంచ్ కోడూరు సత్యనారాయణ ఈవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రమేష్ బాబు

సుందరయ్య లైబ్రరీకి పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి - విజయవాడ : రాణిగారితోటలోని సుందరయ్య గ్రంథాలయానికి కృష్ణాజిల్లా పెనమలూరు మండలం పోరంకికి చెందిన న్యాయవాది శ్రీ రాజులపాటి నిర్మలేశ్వరరావు శుక్రవారం వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను విరాళంగా అందించారు. వీటిలో సైన్స్, చరిత్ర, గణితం పుస్తకాలతోపాటు గ్రూప్స్ పోటీ పరీక్షలకు సంబంధించి పలువురు నిష్ణాతులు రాసిన పుస్తకాలు అనేకం ఉన్నాయి. 50కిపైగా పుస్తకాలు అందజేసిన నిర్మలేశ్వరరావుకు సుందరయ్య గ్రంథాలయం కన్వీనర్ ఎన్.హరినారాయణ, కమిటీ సభ్యులు టి.చంద్రశేఖర్, వెంకటేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.



ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం తగదు : బొప్పరాజు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో : ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదని, ఉద్యోగులు చేయబోయే ఉద్యమాల వల్ల ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగినా దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎపిజెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ వలిశెట్టి దామోదర్ పేర్కొన్నారు. విజయవాడలోని రెవెన్యూ భవనంలో శుక్రవారం వారు మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగులు దాచుకున్న డబ్బులు ప్రభుత్వం వాడుకున్నా.. ఇంతవరకు ఓపికతోనే భరించామని, ఇక భరించలేమని అన్నారు. ఉద్యోగుల సమస్యలపై ఈ నెల 26న విజయవాడలో జరిగే ఎపిజెఎసి అమరావతి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. అనంతరం ఎన్‌టిఆర్, పల్నాడు, బాపట్ల, కృష్ణా జిల్లాల కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర నాయకులు వివి మురళీకృష్ణం నాయుడు, కిషోర్‌కుమార్, మల్లేశ్వరరావు, సాంబశివరావు, జ్యోతి పాల్గొన్నారు.

లైవ్ ఫిష్ వెహికల్ పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ : ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో బాగంగా జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.20 లక్షల విలువైన లైవ్ ఫిష్ వెహికల్ వాహనాన్ని శుక్రవారం రాయనపాడుకు చెందిన మల్లాది మల్లేశ్వరికి కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద కలెక్టర్ ఢిల్లీరావు అందజేశారు. ఈకార్యక్రమంలో మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎ.నాగరాజా, మత్స్య సంఘాల డైరెక్టర్ ఎన్.కాళీకారావు, ఫిషరీస్ డెవలప్మెంట్ అధికారులు పి.అఖిల, కె.నాగభద్రరావు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియపరచునది ఏమనగా, నేను మరియు నా భార్య **శ్రీమతి పద్మావతి అన్నే, ది.15.03.2021వ తేదిన కుమారి భవిష్య అన్నే (పూర్వనామము భవిష్య జంపాల)** ను హిందూ దత్తత చట్టప్రకారం దత్తత చేసుకొని సదరు దత్తత దస్తావేజును విజయవాడ పటమట సబ్‌రిజిస్ట్రార్‌వారి కార్యాలయములో నమోదు చేయించియున్నాము. ఇక నుండి కుమారి భవిష్యను **అన్నే భవిష్యగా** వ్యవహరించడం జరుగుతుంది.

ఇట్లు,
శ్రీహరి ప్రసాద్ అన్నే,
54-14/1-12,4వ రోడ్,
భారతీ నగర్ విజయవాడ-8.

ప్రకటన

నా క్లయింటు ఎన్టీఆర్ జిల్లా, తిరువూ రు మండలం, తిరువూరు గ్రామ కాపుర స్తులు పిడపర్తి కోటిరెడ్డి గారి కుమారు డు నారాయణరెడ్డి గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయున ది ఏమనగా..

నా క్లయింటుకు చెందిన స్థిరాస్తి అనగా గంపలగూడెం గ్రామ రెవెన్యూ లెక్కల దాఖలా రీ. సర్వేనెంబర్ 172లో గల 591.1చ.గ. ల నివేశన స్థలము తాలూకు కొనుగోలు చేసిన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ దస్తావేజు నెం.959/2021 ద్వారా హక్కు కలిగియుండి ఉన్నారు. సదురు ఆస్తి యొక్క లింకు దస్తావేజు శ్రీ వేమూరి సత్యనారాయణ గారి పేరుతో రిజిస్ట్రేషన్ అయినటు వంటి దస్తా వేజు నెంబరు 2581/2012 ఒరిజినల్ దస్తావేజును నా క్లయింట్ ది.12-02-2023వ తేదీన నా క్లయింట్ ఇంటి నుంచి ఫోటో స్టాట్ సెంటర్ కు వచ్చే దారిలో పోగొట్టుకొని యున్నాడు. సద రు లింకు దస్తావేజు ఎవరికైనా కనిపిం చిన యెడల నా క్లయింట్ నకు గానీ, ఈదిగువ తెలియపరచిన అడ్రస్ కు గానీ తెలియపరచ వలసిందిగా నా క్లయింట్ సంజాయిషీతో తెలియపర చటమైనది

తిరువూరు
ది.17-02-2023

ఇట్లు
మోదుగుమూడి శ్రీనివాసరావు
ఎం.ఎ, బి.ఎల్
న్యాయవాది, తిరువూరు,
సెల్.9885292197

పాస్‌పోర్ట్ పోయినది

NTR జిల్లా కృష్ణానగర్ కి చెందిన వట్టిప్రోలు కోమల (భర్త వట్టిప్రోలు రవిప్రకాష్) పేరు గల పాస్‌పోర్ట్ నెం.**F-8102123** ది. 20-01-2023వ తేది విజయవాడ చౌదరిపేట నుంచి పటమట పాస్‌పోర్ట్ ఏజెంట్ వద్దకు వెళ్తుండగా పోయినవి దొరికిన వారు అందజేయగలరు సెల్ నెం: **8801779777**

పాస్‌పోర్ట్ పోయినది

NTR జిల్లా కృష్ణానగర్ కి చెందిన వట్టిప్రోలు జోనాతన్ (తండ్రి వట్టిప్రోలు రవిప్రకాష్) పేరు గల పాస్‌పోర్ట్ నెం.**J-8429299** ది. 20-01-2023వ తేది విజయవాడ చౌదరిపేట నుంచి పటమట పాస్‌పోర్ట్ ఏజెంట్ వద్దకు వెళ్తుండగా పోయినవి దొరికిన వారు అందజేయగలరు సెల్ నెం: **8801779777**

పాస్‌పోర్ట్ పోయినది

NTR జిల్లా కృష్ణానగర్ కి చెందిన వట్టిప్రోలు జోయల్ (తండ్రి వట్టిప్రోలు రవిప్రకాష్) పేరు గల పాస్‌పోర్ట్ నెం.**J-8429300** ది. 20-01-2023వ తేది విజయవాడ చౌదరిపేట నుంచి పటమట పాస్‌పోర్ట్ ఏజెంట్ వద్దకు వెళ్తుండగా పోయినవి దొరికిన వారు అందజేయగలరు సెల్ నెం: **8801779777**

మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ ఎ నెం.257/2021 ఇన్ ఓఎస్ నెం. 141/2021

బిట్వీన్:
అనంత హరిత -పిటిషనరు/ వాది
మరియు
తుమ్మలపల్లి శ్రీనివాసరావు, సన్నాఫ్ వెంకటేశ్వరరావు హిందువు, వయస్సు 40 సం. లు, వ్యవసాయం, పిటి కొత్తూరు, తిరువూరు మండలం, ఎన్ టిఆర్ జిల్లా -రెస్పాండెంట్ /ప్రతివాది

పై నెంబరు పిటిషన్ లో రెస్పాండెంట్/ప్రతివాది అయిన తుమ్మలపల్లి శ్రీనివా సరావుకు శ్రీ కోర్టు వారు నోటీసులు పంపించియున్నను రెస్పాండెంట్/ ప్రతి వాదికి అందియుండలేదు. పై పిటిషన్ లో పై కోర్టులో రెస్పాండెంట్/ ప్రతివాది హాజరు అగుటకు వాయిదా ది. 28-02- 2023 అయివున్నది. కావున ఆరో జున రెస్పాండెంటు/ ప్రతివాది వ్యక్తిగ తంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు కాగలరు. లేనియెడల పిటిషన్ ను పరోక్షముగా తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం

తిరువూరు **అత్తునూరు ప్రభాకరరెడ్డి,** బిఎస్, బిఎల్
ది.17-02- 2023 **పిటిషనరు/వాది అడ్వకేట్**
తిరువూరు, ఎన్టీఆర్ జిల్లా,
సెల్: 9440989132

IN THE COURT OF THE HON'BLE XXVI ADDL. CHIEF JUDGE CITY CIVIL COURTS; AT; HYDERABAD.
O.P.No. 1722 of 2019

Between:-
B.Venkateshwara Rao. **...Petitioner.**
And
M/S: Lakshmi Infrastructure Developers India Private Limited and others. **...Respondents**

To:
Respondent No.1:
M/S: Lakshmi Infrastructure Developers India Private Limited.,
Rep.by Vemulapalli Suresh, Age: Major, Occ: owner of Lorry bearing No. AP-39W-6972, R/O: H.No. 54-16-12/28, Gl, A Block, Sri Nagar Colony, Vasantha Apartments, Vijayawada, Krishna dist.,

Please take notice that the above case filed for compensation under motor vehicle act, against you and others by the petitioner and the said case has been posted to for your appearance before this Hon'ble court therefore you are here by summoned to appear before the above cited Hon'ble court on 01-03-2023 at 10.30 a.m., either in person or through duly instructed advocate failing which an exparte order will be passed against you.

"BY ORDER OF THE COURT"
MAMIDI. SRINIVAS,
Advocate.
R/O; Flat No. 203, R.K.Residency, Medipally, Uppal, Hyderabad.
Cell No. +919010025560.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

IA No : 352/2022
AS No : /2022

పువ్వాడ రాజ్యలక్ష్మి ....పిటిషనరు
వర్సెస్
అలపాటి శ్రీనివాసరావు (డైడ్) వగైరా..రెస్పాండెంట్లు

To
R3. షేక్ జిలాని భాషా
S/o. మహబూబ్ సాహెబ్,వ్యాపారము
R/o క్రిష్ణలంక, విజయవాడ, క్రిష్ణా జిల్లా,
అను వీరికి

పై నంబరు పిటిషను, పై పిటిషనరు మీ మీద మరియు మరికొందరి మీద, పై పిటీషన్ లోని 1 వ రెస్పాండెంట్ మరణించి నందున 4, 5 రెస్పాండెంట్లు ను వారసులుగా రికగ్నైజ్ చేయమని పై పిటిషన్ దాఖలు చేయగా సదరు విషయంపై మీకు ఎలాంటి అభ్యంతరములు ఉన్న యెడల తేదీ 27-02-2023 ది న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట మీరు ప్రత్యక్షముగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోన వలసినది లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలుసుకునేది

వాయిదా తేదీ : 27-02-2023

ఇట్లు
ఇనకొల్లు వెంకటేశ్వర్లు
చక్కా బాల చెన్నయ్య
పిటిషనర్ తరపు న్యాయవాదులు
ఒంగోలు

మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓఎస్ నెం.141/2021

బిట్వీన్:
అనంత హరిత ...వాది
మరియు
తుమ్మలపల్లి శ్రీనివాసరావు, సన్నాఫ్ వెంకటేశ్వరరావు హిందువు, వయస్సు 40 సం. లు, వ్యవసాయం, పిటి.కొత్తూరు, తిరువూరు మండలం, ఎన్‌టిఆర్ జిల్లా -ప్రతివాది

పై నెంబరు పిటిషన్ లో ప్రతివాది అయిన తుమ్మలపల్లి శ్రీనివాసరావుకు శ్రీ కోర్టు వారు సమన్లు పంపించియు న్నను ప్రతి వాదికి అందియుండలేదు. పై దావాలో పై కోర్టులో ప్రతివాది హాజరు అగుటకు వాయిదా ది. 28-02- 2023 అయివున్నది. కావున ఆరోజున ప్రతివాది వ్యక్తిగతంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు కాగలరు. లేనియెడల పిటిషన్ ను పరోక్షముగా తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం

తిరువూరు **అత్తునూరు ప్రభాకరరెడ్డి,** బిఎస్, బిఎల్
ది.17-02- 2023 **పిటిషనరు/వాది అడ్వకేట్**
తిరువూరు, ఎన్టీఆర్ జిల్లా,
సెల్: 9440989132

In The Court of The Hon□ble VIII Addl. District Judge at Vijayawada
O.S. No. 37/2021

Between:
Veeramachaneni Sindhuri Prasad - Plaintiff
and
M/s. Seasons Hospitality Management, Rep by its Managing Partner, Syed Shahbuddin, C/o. Woods Restaurant, Service Road, Eluru Road, Gunadala, Vijayawada. - Defendants
and another

1వప్రతివాది: M/s. Seasons Hospitality Management, rep by its Managing Patner, Syed Shabuddin, C/o. Woods Restaurant, Service Road, Eluru Road, Gunadala, Vijayawada-520004.

2వప్రతివాది: Syed Shabuddin, S/o. Syed Faizuddin, Managing Partner of M/s. Seasons Hospitality Management, R/o. D.No. 4-32-1569/2/119, Chakradhari Nagar, Beside Allwyn Colony, Phase-2, Kukatpally, Tirumalagiri, Hyderabad-500072.

పై నెంబరు దావాను వాది, ప్రతివాదులను దావా దాఖలా షెడ్యూల్ ఆస్థి నుండి ఖాళి పరిపించి తన షెడ్యూల్ ఆస్థి తనకు ఇప్పించమని కోరుచూ Eviction Suit దాఖలు చేయగా, అందుపై దావాలో ప్రతివాదులు 1 అండ్ 2 లకు సమన్లు నిమిత్తం ది. 02-03-2023 నుకు శ్రీకోర్టు వారు వాయిదాగా వేసి ఉన్నారు. కావున ఆరోజున ది.02-03-2023 ఉదయం 10.30 ని॥లకు 1 మరియు 2 ప్రతివాదులు స్వయంగా గాని అడ్వకేట్ గారి ద్వారా గాని పైకోర్టులో హాజరై ఆక్షేపణలు ఉన్న తెలుపుకోవలెను. లేని ఎడల పరోక్షమున తీర్మానించబడును.

By Court Order

వాయిదా: 02-03-2023

చిత్తగించవలెను.
కిలారు జయరామ్
వాది తరపు అడ్వకేట్, విజయవాడ.

మహారాజశ్రీ మచిలీపట్నం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 112/2017 in O.S.No. 94/2016

Between:-
సంగా రామలింగేశ్వరరావు ...**D.Hr**
మరియు
చిన్నాపురపు వనమోహనరావు ...**J.Dr**

To,
J.Dr:- చిన్నాపురపు వనమోహనరావు
తండ్రి: పేరయ్య, డోర్ నెం. 52, కాకర్లమూడి, పెడన మండలం, కృష్ణా జిల్లా.

పై నెంబరులో పై అడ్రస్సులో గల J.Dr కు CPC order 21,Rule 64, 66 ప్రకారం వేలం నోటీసులు నిమిత్తం ది. 07-03-2023వ తేదీకి వాయిదా అయివున్నది. కావున పై అడ్రస్సులో గల J.Drకు ఎట్టి అభ్యంతరములు వున్న ఎడల ది. 07-03-2023వ తేదీన ఉదయం గం. 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా కానీ, అడ్వకేటు గారి ద్వారా కానీ హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తదుపరి గ్రంధములు జరుపబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

మచిలీపట్నం
ది. 15-02-2023 **J.M. ప్రసాద్ (J.P.)**
D.Hr తరపు అడ్వకేటు
మచిలీపట్నం

ప్రకటన

నా క్లయింట్ అయిన ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఎస్.సి.బోస్ నగర్, కె.కండ్రిగ, విజ యవాడ వాస్తవ్యులు అయిన శ్రీమతి కొల్లి బేబీసరోజిని, భర్త(లేటు) వెంకటే శ్వరరావు గారు ఇందు మూలంగా యావన్మందికి తెలియజేయనది ఏమ నగా నాక్లయింట్ కు సంబంధించిన విజయవాడ రిజిస్ట్రార్ కార్యాలయం లో రిజిస్టర్ అయిన రిజిస్టర్ సేల్ డిడ్ నెం.1068/2004 డాక్యుమెంట్స్ తీసుకుని ది.07-02-2023వ తేదీన విజయవాడలోని ఆటోనగర్ బస్టాండ్ లో బస్సు ఎక్కుతుండగా డాక్యు మెంట్స్ పొరపాటున ఎచ్చటినో జారీ పోయినవి. ఆతర్వాత నాక్లయింట్ మరలా అచ్చటికి వెళ్లి చుట్టుపక్కల వెతికియున్నను వాటి ఆచూకీ లభించ లేదు. మరియు అవి ఇప్పటివరకు దొర కలేదు. కావున ఎవరికైనా దొరికినచో నాక్లయింట్ ఫోన్ నెంబరుకు (సెల్.**9581464646**) లేదా నాకు తెలియ పరచగలరు. అటులు కాకుండా ఎవరైనా దురుద్దేశపూర్వకంగా లేదా లాభా ర్జన ఉద్దేశంతో సదరు డాక్యు మెంట్లను వ్యవహరించినచో నా క్లయింట్ తగు క్రిమినల్ సివిల్ చర్యలు తీసుకొనగల రని నా క్లయింట్ సంజాయిషీతో తెలి యజేయటమైనది.

షెడ్యూల్:

ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఎస్.సి.బోస్ నగర్, కె.కండ్రిగ, విజయవాడలో ఉన్న ప్లాట్ నెం.1871, డోర్ నెం.88-28-35 ఎ లో గల 48 చ.గ.ల ప్లాటుకు సంభందించి న హద్దులు
ఉత్తరం : ప్లాట్ నెం.1882, దక్షిణం: రోడ్డు,
తూర్పు: ప్లాట్ నెం.1872,,పడమర: ప్లాట్ నెం.1870

ఇట్లు
మేకల రవి, న్యాయవాది,
తిరువూరు, సెల్.9491958845

గ్రామ పంచాయతీ కార్యాలయం, చిన అవుటపల్లి,

గన్నవరం మండలం, కృష్ణాజిల్లా
టెండరు ప్రకటన

ఆర్ఓసి నెం: 5/2023 **ది.17-2-2023**

కృష్ణాజిల్లా గన్నవరం మండలం చిన అవుటపల్లి పంచాయతీలో ది.28-02-2023వ తేదీ ఉదయం 11 గంట వరకు ఈ దిగువ తెలిపిన పనులకు కాంట్రాక్టు లేబర్ పద్ధతిలో పనులు చేయుటకు టెండర్లు కోరడమైనది. ది.01-04-2023 నుండి 31-3-2024 వరకు 1 సంవత్సర కాలం పనులు చేయుటకు పంచాయతీ కార్యాదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. రాబడిన టెండర్లు అదే రోజు 12 గంటకు హాజరైన టెండర్‌దార్ల సమక్షంలో తెరవబడును. టెండర్ షరతులు, ఇతర వివరాలకు కార్యాలయం పని చేయువేళలో తెలుసుకోవలెను.

వ.నెం	పని వివరములు	కావాల్సిన వారు...	ధరావత్తు
1.	మంచినీటి ట్యాంకు ఆపరేటర్	ఒకరు	రూ.500
2.	పారిశుద్ధ్య పనులకు	11 మంది	ఒక్కొక్కరికీ రూ.500
3.	ఎలక్ట్రిషియన్ పనులకు	ఒకరు	రూ.500
4.	మంచినీటి చెరువు కాపలాకు	ఒకరు	రూ.500

పంచాయతీ కార్యదర్శి నోట్: పంచాయతీలో నగదు నిల్వలను బట్టి చెల్లింపులు ఉంటాయి.

ఇట్లు
గోగులమూడి విజయలక్ష్మి **జె.నామేశ్వరరావు , కార్యదర్శి**
సర్పంచ్ **చిన అవుటపల్లి పంచాయతీ**

గ్రామ పంచాయతీ కార్యాలయం, తెంపల్లి,

గన్నవరం మండలం, కృష్ణాజిల్లా
టెండరు ప్రకటన

ఆర్ఓసి నెం: 3/2023 **ది.17-2-2023**

కృష్ణాజిల్లా గన్నవరం మండలం తెంపల్లి పంచాయతీలో ది.28-02-2023వ తేదీ మధ్యాహ్నం 1 గంట వరకు ఈ దిగువ తెలిపినపనులకు కాంట్రాక్టు లేబర్ పద్ధతిలో పనులు చేయుటకు టెండర్లు కోరడమైనది. ది. 01-04-2023 నుండి 31-3-2024 వరకు1 సంవత్సర కాలం పనులు చేయుటకు పంచాయతీ కార్యాదర్శి గారిచేలేదా వారి అనుమతి పొందిన వారిచే గానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. రాబడిన టెండర్లు అదే రోజు 2 గంటలకు హాజరైన టెండర్‌దార్ల సమక్షంలో తెరవబడును. టెండర్‌దార్లు నిర్ణయించిన ధరావత్తు సొమ్ము ముందుగా చెల్లించి సదరు రశీదును జతపర్చి టెండరు ధాఖలు చేయవలెను. టెండర్ షరతులు, ఇతర వివరాలకు కార్యాలయం పని చేయువేళలో తెలుసుకోవలెను.

వ.నెం	పని వివరములు	కావాల్సిన వారు	ధరావత్తు
1.	మంచినీటి ట్యాంకు ఆపరేటర్	ఇద్దరు	(ఒక్కొక్కరికీ)రూ.500
2.	పారిశుద్ధ్య పనులకు	నలుగురు	(॥) రూ.500
3.	ఎలక్ట్రిషియన్ పనులకు	ఒకరు	(॥) రూ.500

పంచాయతీ కార్యదర్శి నోట్: పంచాయతీలో నగదు నిల్వలను బట్టి చెల్లింపులు ఉంటాయి.

ఇట్లు
కొలుసు శిరీష **జె.నామేశ్వరరావు, కార్యదర్శి**
సర్పంచ్ **తెంపల్లి పంచాయతీ**

గ్రామపంచాయితీ కార్యాలయం - ఎనికేపాడు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 37/2023 తేది: 17-02-2023

యన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, ఎనికేపాడు గ్రామపంచాయితీ కార్యాలయము నందు ఈ దిగువ తెల్పిన పనులు నిమిత్తము 2023-24వ సం॥మునకు సప్లైచేయుటకు ది:23-02-2023వ తేది ఉదయం గం॥ 11-00లకు సీల్డు టెండర్లు గ్రామపంచాయితీ కార్యదర్శి వారిచే గాని వారి వలన అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తీసుకొనబడును, అదేరోజు ఉదయం గం॥11-30 ని.లకు హాజరైన టెండరు దారుల సమక్షములో టెండర్లు తెరువబడును మిగిలిన వివరములు ఆఫీసు పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ॥నెం	పనిపేరు	టెండరు కాలము	ధరావత్తు
1.	గ్రామపంచాయితీ పారిశుధ్య పనుల నిర్వహణకు స్వీపర్లు మరియు డ్రెయిన్ క్లీనర్లు 30 మందిని సప్లైచేయుటకు	1-4-2023 నుండి 31-3-2024 వరకు ఒక సం॥ర కాలము	5000/-
2.	వీధిదీపముల నిర్వహణము ఎలక్రీషియన్లు (2)ఇద్దరు వ్యక్తులను సప్లైచేయుట	॥	
3.	మంచినీటి సరాఫరా నిర్వహణకు పైపు లైను ఫిట్టర్లు (2) ఇద్దరు వ్యక్తులను సప్లైచేయుట	॥	
4.	ట్రాక్టర్లు డ్రైవర్లు మరియు వ్యాన్ డ్రైవరు (4) నాలుగురు వ్యక్తులను సప్లైచేయుట	॥	

నోట్: 1. గ్రామపంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరపబడును.
2. గతములో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

వి. ప్రసాదరావు, కార్యదర్శి
గ్రామపంచాయితీ, ఎనికేపాడు

ఆక్వా సమస్యల పరిష్కారానికి చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : వ్యవసాయ, ఆక్వా రంగాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టరు పి.రంజిత్ బాషా తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో జిల్లా అధ్యక్షులు జన్ను రాఘవరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ గ్రామ, మండల వ్యవసాయ సలహా మండలి సమావేశాల్లో సూచనలు, సలహాలను పరిగణలోనికి తీసుకుని జిల్లా స్థాయిలో చర్చించి ప్రభుత్వానికి నివేదించి, అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం ఖరీఫ్, రబీ పంటకాలాల్లో తప్పనిసరిగా ఈ క్రాప్ ద్వారా రైతులు తమ పంటలను నమోదు చేసుకోవాలన్నారు. జిల్లావ్యాప్తంగా 67 శాతం మాత్రమే ఈ కేవైసీ జరగడంపై కలెక్టర్ వ్యవసాయ జెడి పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 25వ తారీకు లోపు ఈ కేవైసీ వందశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం రైతులకు చెల్లించాల్సిన నగదు సకాలంలో జమచేయడం జరిగిందని, ఒకటి రెండు చోట్ల సాంకేతిక సమస్యల వలన ఆగినా సరిచేసి వెంటనే జమ చెయ్యాలని అధికారులకు ఆదేశించారు. ఆక్వా కల్చర్ లో ప్రమాదకరమైన రసాయనాలు విచ్చలవిడిగా కొందరు రైతులు వినియోగిస్తున్నారని మత్స్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగుపై సర్వే పూర్తయిన చల్లపల్లి, మోపిదేవి, ఘంటసాల తదితర ప్రాంతాల్లో భూములు అనుకూలంగా ఉన్నాయని వచ్చే ఏడాది నుంచి ఆయిల్ పామ్ ఈ ప్రాంతాల్లో రైతులు సాగు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో ఉన్న సమస్యలు, సూచనలు ప్రతి నెల నాలుగో శుక్రవారం రాష్ట్ర స్థాయిలో నిర్వహించే వ్యవసాయ సలహా మండలి సమావేశంలో రాష్ట్ర కమిటీకి నివేదిక అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా ఉద్యానవన శాఖ 2023 డైరీని ఆవిష్కరించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు జన్ను రాఘవరావు మాట్లాడుతూ ఈ క్రాప్ నమోదు చేసేందుకు సీసీఆర్ సి కార్డ్ లేకపోయినా



కల్టివేటర్ గా నమోదు చేయాలని కోరారు. వ్యవసాయ యాంత్రికరణలో వ్యక్తిగతంగా స్ప్రేయర్లు, టార్పలిన్లు, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా మండల సమావేశంలో సభ్యులు కె. రామచంద్ర రావు, శ్రీకాకుళం నాగేశ్వరరావు (బాబు), పి. ప్రభాకర్ రావు, విచారపు ఆదినారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మనోహరరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్. శ్రీనివాసరావు ఉద్యానవన, వ్యవసాయశాఖ శాస్త్ర వేత్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బుద్ధప్రసాద్ ఆరోపణలు అర్ధరహితం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : మరో 14 నెలల్లో రాబోతున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ తమపై లేనిపోని ఆరోపణలు మొదలు పెట్టారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు విమర్శించారు. శుక్రవారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొమ్మిది నెలల తర్వాత చింతలమడ వెళ్లిన బుద్ధ ప్రసాద్ బాధితులకు న్యాయం జరగలేదంటూ తమపై విమర్శలు చేస్తున్నారని, అందుకు ఆయన సిగ్గుపడాలన్నారు. చింతల మెడ ప్రమాదం జరిగిన వెంటనే తాను ఘటనా స్థలికి వెళ్లి క్షతగాత్రులకు త్వరితగతిన వైద్య సేవలు అందజేసిన చూశానని, ప్రత్యేకంగా బందర్ నుండి వైద్యులను పిలిపించి మతదేహాలకు పోస్టుమార్టం చేయించినట్లు చెప్పారు. మరణించిన వారికి మట్టి ఖర్చులకోసం తన సొంత డబ్బులు ఇచ్చానని మతులకు ప్రభుత్వ సహాయం అందించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. కరోనా సమయంలో తాను తన పార్టీ ప్రజాప్రతినిధులు ప్రాణాలకు లెక్కచేయకుండా కోవిడ్ బాధితులకు వైద్య సేవలు అందేలా చూడటంతో పాటు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో 50 పడకలతో కోవిడ్ సెంటర్ ను ఏర్పాటు చేసికోవిడ్ రోగుల



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్ బాబు

ప్రాణాలను కాపాడినట్లు చెప్పారు. ఆనాడు ప్రాణభీతితో ఎక్కడ దాక్కున్నారు బుద్ధ ప్రసాద్ ప్రజలకు చెప్పాలని అన్నారు. పార్టీ పదవులు పలు కమిటీలలో సభ్యుడైన కడవకొల్లు నరసింహారావు పేరుని కొన్ని ఉత్సవ ఆహ్వానాల్లో వేయడానికి తప్పు పడుతున్న మీకు ఆనాడు ఏ పదవి లేకపోయినా మీ కుమారుడు మండలి వెంకట్రామ్ ని వేదికల మీదకు ఎక్కించి అధికారులతో సమీక్షలు చేసినప్పుడు తప్పు అనిపించలేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, అవనిగడ్డ పులిగడ్డ సర్పంచులు గోరుముచ్చు ఉమా, దాసరి విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ ది డ్ల కిరణ్, ఉప సర్పంచ్ కోడూరు సత్యనారాయణ పాల్గొన్నారు.

మట్టా మాణిక్యాలరావు మృతి బాధాకరం

ప్రజాశక్తి-గుడివాడ : మరణించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా మాణిక్యాలరావు భౌతికకాయాన్ని శుక్రవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) సందర్శించి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాణిక్యాలరావు రాజకీయ జీవితం ప్రారంభించిన నాటి నుండి కాంగ్రెస్‌లోనే కొనసాగారన్నారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జీ), నందివాడ ఎంపీపీ పేయ్యల ఆదాం, ఆదిమాంధ్ర సంఘం రాష్ట్ర నాయకులు పొంగులేటి జయరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు కంచర్ల సుధాకర్, వైసీపీ నేతలు పాలేటి చంటి, పాలడుగు రాంప్రసాద్‌లు పాల్గొని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

20న రైతుల సమస్యలపై రాయబారం

- కౌలు రైతు సంఘం

కంకిపాడు : ధాన్యం కొనుగోలు, డబ్బులు జమ కాకపోవడం వంటి రైతుల సమస్యలపై ఈనెల 20వ తేదీ ఉదయం10 గంటలకు విజయవాడలో గల పౌరసరఫరాల శాఖ కార్యాలయం వద్ద రాయబారం కార్యక్రమం నిర్వహించనున్నామని కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు తెలిపారు. కంకిపాడు మండేపూడి నాగభూషణ్ రెడ్డి భవనంలో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ప్రతి ధాన్యపు గింజా కొంటామని ప్రభుత్వ ప్రకటించిందని, కానీ కష్ణాజిల్లాలో 40 రైస్ మిల్లుల్లో ఇప్పటికే కొనుగోళ్ల నిలిపివేశారన్నారు. ఇంకా 40 శాతం కుప్పలు నూర్చాల్సి ఉందని, ఆ ధాన్యం కూడా అమ్మకానికి రావాల్సి ఉందని అన్నారు. నెల రోజులుగా రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ కావడంలేదన్నారు. రవాణా, హమాలీ చార్జీలను కూడా రైతుల ఖాతాల్లో వేయడంలేదన్నారు. ఈ నేపథ్యంలో రైతుల సమస్యలపై సోమవారం జరిగే రాయబారం కార్యక్రమంలో రైతులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు, కౌలు రైతు సంఘాల మండల కార్యదర్శులు వి.శివశంకరరావు, వి మరియు దాసు, నాయకులు సి హెచ్.శ్రీహరి, యలమంచిలి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-గుడివాడ : వెనిగండ్ల పౌండేషన్ అధ్వర్యంలో ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాము అధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ శుక్రవారం 31వ రోజుకు చేరుకుంది. స్థానిక ముబారక్ సెంటర్లో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ వద్ద సుమారు 300 మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు.

గారపాడులో 'ఇదేం ఖర్మ'



ఉంగుటూరు మండలంలో...



పమిడిముక్కల మండలంలో...

ప్రజాశక్తి-గన్నవరం : ఉంగుటూరు మండలం గారపాడు గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు ఆరుమాళ్ళ వెంకట కష్ణా రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలల క్రితం రైతుల దగ్గర కొన్న ధాన్యం బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు మేలు చేసే ప్రభుత్వం మాదే అని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ, నిజానికి రైతులని గాల్లోకి వదిలేసిందని మండిపడ్డారు. వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుమ్మరి సాకదేశ్వరరావు, వెంకటేశ్వరరావు, రంగారావు, డి శ్రీను, డి సత్య నారాయణ పాల్గొన్నారు. **గన్నవరం మండలంలో... :** మండల పరిధిలోని అజ్జంపూడి గ్రామంలో ఇదేం కర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమం టిడిపి నాయ కులు నిర్వహించారు. ఈ సందర్భంగా గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు వడ్రానం హరిబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళలకు రక్షణ లేకుండా పోయిం దన్నారు. గన్నవరం మండలంలో కొన్ని చోట్ల సిమెంట్ రోడ్లు లేక, డ్రైనేజీలు కట్టక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బోడపాటి రవి, మేడిపల్లి రమాదేవి, క్లస్టర్ జూపల్లి సురేష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : : రక్త చరిత్ర కలిగిన జగన్ ప్రభుత్వం అవినీతి మయమైందని పామర్రు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా అన్నారు. శుక్రవారం పమిడిముక్కల మండలంలోని చోరగుడి గ్రామంలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2024లో ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తప్పక విజయం సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందిమల్ల సుబ్రహ్మణ్యం, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, ఆలీ, కుమ్మర రామారావు, మోటూరి వెంకటసుబ్బయ్య, అమ్మిరెడ్డి అంజయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నిర్మాణ పనులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మొవ్వ : జన్మభూమి సేవా సమితి, నన్నపనేని యువసేన సంయుక్తంగా గృహ, మరుగుదొడ్డి నిర్మాణ పనులకు తమవంతు ఆర్థిక సహకారమందించారు. మొవ్వ మండలం పెడసనగల్లు గ్రామానికి చెందిన సిరిగిరి రాములు, వెంకమ్మ దంపతుల గహ నిర్మాణ పనులకు పద్నాలుగు వేలు, ఐదో వార్డులోని హెూలీఫైర్ చర్చి ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణానికి ఎనిమిది వేల రూపాయలు జన్మభూమి సేవా సమితి, నన్నపనేని యువసేన సంయుక్తంగా ఆర్థిక తోడ్పాటునందించారు. ఈమేరకు సిరిగిరి వెంకమ్మ , చర్చి పాస్టర్ దీనబంధులు కతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటీసి సభ్యురాలు మట్టా నందిని ,తెలుగు యువత జిల్లా నాయకులు పెదపూడి ఆనంద్, బొల్లా వెంకటేశ్వర రావు, పొనగంటి కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

మర్లపాలెంలో మహా కుంభాభిషేకం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం మర్లపాలెం కొలువైన శ్రీ గంగా పార్వతీ సమేత శివలింగేశ్వరస్వామి దేవ స్థానం ఆలయ జోర్ణ ర్ధరణ అష్టబంధన మహాకుంభాభిషేక మహెూత్సాలు సందర్భంగా గ్రామ మహిళలు కలిసి గంగా జలం కూడిన 108 మహాకలశాలతో యాత్రను కనులపండుగా నిర్వహించారు. ఉదయం మంగళ వాయిద్యాల నడుమ శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను పల్లకీసేవ ద్వారా ఉరేగింపుగా మహిళలంతా కలశాలతో నెత్తిన పెట్టకుని బయలుదేరారు. గ్రామ శివారు ఉన్న బావిలో జలం సేకరించి మరల ఉరేగింపు దేవస్థానం చేరుకున్నారు. అనంతరం సేకరించిన జలంతో శివలింగేశ్వరస్వామి గంగాజలాభిషేకం వైభవోపేతంగా నిర్వహించారు. అలయం ప్రాంగణమంతా శివనామస్మరణతో మారుమోగింది. స్థలదాతలు కంభంపాటి మధుసూధనరావు, సంపూర్ణమ్మ, కంభంపాటి వసంతరావు ఉమాదేవి గ్రామస్తులు పాల్గొన్నారు

శివరామకృష్ణ క్షేత్రం పునర్నిర్మాణం ప్రారంభం

ప్రజాశక్తి-కోడూరు : శ్రీ శివరామకష్ణ క్షేత్ర నిర్మాణ పనులు వేగవంతం చేసినట్లు ట్రస్టు బోర్డు ఛైర్మన్ అన్నం వెంకట సుబ్బా రావు తెలిపారు. పురాతన శివాలయంలో పూజా కార్యక్రమాలకు భౌగోళిక పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో నూతనంగా తమిళనాడు దేవాలయాల తరహాలో పూర్తి గ్రానైట్ తో శివరామకష్ణ క్షేత్రం నిర్మించడానికి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త నాదెండ్ల శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో షుమారు ఆరు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ నిర్మాణ కార్యక్రమానికి కోడూరు మండల ప్రజలంతా సహకరించాలని ఆలయ ఛైర్మన్ అన్నం వెంకట సుబ్బారావు కోరారు. వైస్ చైర్మన్ గా బూరగడ్డ హరినాద్ బాబు, సెక్రటరీ గా జూపూడి సుభా చంద్రబోస్, జాయింట్ సెక్రటరీ గా తూనుగుంట్ల మహేష్, ట్రెజరర్ గా అన్నం శివ శంకర్, బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా బడే భావన్నారాయణ, అన్నం రామ మోహన్ రావు, అన్నం శివరామకష్ణ, పెద్ది బాబూరావు, యార్లగడ్డ రాఘవేంద్రరావు లతో ఏర్పాటైన నూతన ట్రస్టు బోర్డు ఆధ్వర్యంలో నిర్మాణ పనులు జరగనున్నట్లు ఆయన తెలిపారు.

వికలాంగ బాలలకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : వికలాంగ బాలలకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని ఉయ్యూరు మండల విద్యాశాఖ అధికారి పద్మారాణి అన్నారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించి 169 మంది వికలాంగ బాలలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో సమగ్ర శిక్ష జిల్లా కోఆర్డినేటర్ ఏ.శేఖర్ మాట్లాడుతూ వికలాంగ బాలలకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి ఉపకరణాలు ఏర్పాటుకు పంపనున్నట్టు పేర్కొన్నారు. సహిత విద్య సమన్వయకర్త ఎస్.రాంబాబు, కె. ఏడుకొండలు, మెడికల్ ఆఫీసర్ తేజస్వి, అనిల్ సైక్రియాటిస్టు శివాజీ తదితరులు పాల్గొని బాలలకు వైద్యపరీక్షలు నిర్వహించారు.



శైవక్షేత్రాలు ముస్తాబు

ప్రజాశక్తి-కంచికచర్ల: మహాశివరాత్రికి మండలంలో శైవక్షేత్రాలు ముస్తాబయ్యాయి. చెవిటికల్లులో కృష్ణానది ఒడ్డున ఘాట్ వద్ద స్నానాలకు ఏర్పాట్లు చేశారు. అమరావతి వైపు



నుండి చెవిటికల్లు వద్ద కృష్ణా నది ఒడ్డున గల తాగునీటి పైలెట్ ప్రాజెక్ట్‌కు వచ్చే పాయనుండి ఘాట్ వరకు జల్లు స్నానాలకు ఏర్పాట్లు చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి కనగాల రవికుమార్ ఆధ్వర్యంలో నది ఒడ్డున పారిశుధ్య కార్యక్రమాలు పూర్తి చేశారు. మున్నలూరు ఘాట్ వద్ద ఏర్పాట్లు పూర్తయ్యాయి. కంచికచర్ల బైపాస్ రోడ్డు సమీపంలో గల శివసాయి క్షేత్రం, కంచికచర్లలో గల శివాలయాలను అలంకరించారు.

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మండలంలోని గుంటుపల్లి, పవిత్రసంగమం, జూపూడి, మూలపాడు, కొటికలపూడి, చిలుకూరు దాములూరు ఘాట్‌లలో యాత్రికులు స్నానాలు ఆచరించేందుకు ఏర్పాట్లను పూర్తి చేశారు. గుంటుపల్లి వద్ద ఇఒ వలీ, జూపూడిలో ఇఒ మునేశ్వరరావు ర్పాట్లను పర్యవేక్షించారు. పవిత్ర సంగమం వద్ద ఘాట్లను కొండపల్లి మున్సిపల్ కమిషనర్ సిహెచ్.వెంకటేశ్వర్లు సిబ్బందితో శుభ్రం చేయించారు. ఘాట్ల వద్ద బారికేట్లను ఏర్పాటు చేయించారు. పవిత్ర సంగమంకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ ఎ.సుబ్రహ్మణ్యం తెలిపారు.

ప్రజాశక్తి-వన్‌టౌన్: మహాశివరాత్రి సందర్భంగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానానికి యాత్రికులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో శుక్రవారం ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ళ భ్రమరాంబ దుర్గా ఘాట్‌ను పరిశీలించారు. స్నాన సదుపాయాలు, శానిటేషన్ పరిశీలించి యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ ఇంజినీరింగ్ అధికారులకు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజినీర్ లింగం రమాదేవి పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణ సమీపంలోని విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ క్వార్టర్స్ ప్రాంగణంలోని కల్యాణ వెంకటేశ్వరస్వామి 30వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. స్టీల్‌ప్లాంట్ రిటైర్డ్ ఉద్యోగి భీమరాజు, కనకదుర్గా దంపతులు కల్యాణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బియువిఎన్ రాజు, పిఆర్‌కె రాజు, ప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సుస్థిరాభివృద్ధికి కృషి చేయాలి : విష్ణు

ప్రజాశక్తి-విజయవాడ: స్థిరమైన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా అధికారులు సమన్వయంతో పని చేయాలని



రాష్ట్ర ప్రణాళికా మండలి వైస్ చైర్మన్ మల్లాది విష్ణువర్ధన్ అన్నారు. స్థానిక కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో శుక్రవారం సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు నవరత్నాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యతపరంగా ఎంపిక చేసిన 8 రకాల ఇండికేటర్లలో మూడు లక్ష్యాలకు అధిక ప్రాధాన్యతన ఇచ్చి ఈ ఏడాది లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ముఖ్యంగా విద్య, వైద్య ఆరోగ్య, మహిళాభివృద్ధి శిశు సంక్షేమం, హెల్త్ అండ్ న్యూట్రిషన్ లక్ష్యాలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. నవరత్నాలు ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ నారాయణమూర్తి మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి లక్ష్య సాధనకు నవరత్నాలు ప్రాధాన్యత కలిగి ఉన్నాయన్నారు. కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ శాఖల సమన్వయంతో సుస్థిరాభివృద్ధి లక్ష్య సాధనలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సమీక్షలో సిపిఒ ఎస్ఆర్ రత్నరూత్, జిల్లా విద్యాశాఖ అధికారి సివి రేణుక, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం సుహాసిని, ఐసిడిఎస్ పిడి జి ఉమాదేవి, డిఎస్ఒ పి కోమలిపద్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



స్టాల్స్‌ను పరిశీలిస్తున్న సిపిఎం రాష్ట్ర నాయకులు మధు



తోలు బొమ్మలాట



డ్రాప్ ఫాలెన్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఇంతియాజ్

గొప్ప కవి బెల్లంకొండ రామదాసు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: తెలుగు సాహిత్యానికి ఎన్నో సేవలు అందించిన వ్యక్తి ప్రముఖ కవి బెల్లంకొండ రామదాసు అని పలువురు వక్తలు అన్నారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న 33వ పుస్తక మహోత్సవ్‌లోని గొల్లపూడి మారుతీరావు సాహిత్య వేదికపై శుక్రవారం బెల్లంకొండ రామదాసు శత జయంతి సభ జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు రెంటాల జయదేవ్ మాట్లాడుతూ బెల్లంకొండ రామదాసు అతి తక్కువ సమయంలోనే గొప్ప కవిగా ఎదిగారని అన్నారు. ఆయన ఎన్నో రచనలు, కథలు, నాటకాలు రాశారని సమాజంలో చైతన్యాన్ని తీసుకురావడంలో ఆయన ఎంతో కృషి చేశారన్నారు. సభకు అధ్యక్షత వహించిన అనువాద సాహితీరత్న వెన్నా వల్లభరావు మాట్లాడుతూ 1940లో కవిగా రామదాసుకు మంచి గుర్తింపు వచ్చిందని 17 సంవత్సరాల వయసులోనే శ్మశానం పేరుతో కవితా సంపుటి రచించారని, 1944లో రామదాసుతో పాటు మరో ఇద్దకు కవులు కలసి నయాగరా కవితా సంకలనాన్ని రచించారన్నారు. అభ్యుదయ భావాలతో కలివ్వ రచన నూతన శైలిలో రచించారని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ కార్యదర్శి కె.లక్ష్మయ్య, గోళ్ల నారాయణరావు పాల్గొన్నారు. పుస్తక మహోత్సవ్‌లోని ప్రతిభా వేదికపై తోలు బొమ్మలాట కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలను తెలియచేస్తూ నిర్వహించిన బొమ్మలాట సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది.

పుస్తక మహోత్సవ్‌లోని గొల్లపూడి మారుతీరావు సాహిత్య వేదికపై రచయిత డాక్టర్ ఆనంద్ మోహన్ రచించిన డ్రాప్ ఫాలెన్ యూ ఆర్ నాట్ ఎలోన్ పుస్తకావిష్కరణ జరిగింది. పుస్తకాన్ని లాండ్ అండ్ సీలింగ్ అడ్మినిస్ట్రేషన్ అడిషనల్ కమిషనర్ ఎ.ఎం.డి.ఇంతియాజ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ చెన్నారెడ్డి, సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల లెక్చరర్ ప్రసూన, జీఆర్‌కే పోలవరపు సాంస్కృతిక సమితి నిర్వాహకులు గోళ్ల నారాయణరావు పాల్గొన్నారు.

రూ.50కే శ్రీశ్రీ మహా ప్రస్థానం

పుస్తక మహోత్సవ్‌లోని రెడ్ బుక్ డే స్టాల్‌లో రూ.50కే శ్రీశ్రీ ప్రస్థానం పుస్తకాన్ని అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రెడ్ బుక్ డే స్టాల్‌ను శుక్రవారం సాయంత్రం



రామదాసు శత జయంతి సభలో మాట్లాడుతున్న జయదేవ్

సిపిఎం రాష్ట్ర నాయకులు పి.మధు సందర్శించారు. ఈ సందర్భంగా స్టాల్‌లోని పలు పుస్తకాలను పరిశీలించారు. అనంతరం ప్రజాశక్తి బుక్‌స్టాల్‌తో పాటు పలు స్టాల్స్‌ను సందర్శించారు.

నేటి కార్యక్రమాలు

గొల్లపూడి మారుతీరావు సాహిత్య వేదికపై సాయంత్రం ఏడు గంటలకు ప్రజాశక్తి బుక్‌హౌస్ ప్రచురణల పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది. హిందుత్వ పునరాగమనం, గాంధీజీ హంతకుడు గాడ్సే పుస్తకాలను ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్సీలు మాణిక్య వరప్రసాద్, ఎం.వి.ఎస్.శర్మ, అతిథులుగా ప్రజాశక్తి చీఫ్ జనరల్ మేనేజర్ వై.అచ్యుతరావు, అనువాదకురాలు కె.ఉషారాణి పాల్గొంటారు. సభా కార్యక్రమానికి ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్ అధ్యక్షత వహించనున్నారు.

క్రీడాకారులకు జెసి అభినందన



ప్రజాశక్తి-విజయవాడ: జాతీయ స్థాయి క్రికెట్ పోటీలలో రాష్ట్రస్థాయి టీమ్‌కు ఎంపికైన క్రీడాకారులు ప్రతిభ చూపాలని జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ అన్నారు. నగరంలోని జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం యనమలకుదురు కేకే అకాడమీకి చెందిన అండర్ 19 బాలుర టీమ్‌కు ఎంపికైన బి యశ్వంత్, బాలికల విభాగంలో పి.రంగలక్ష్మి, అండర్ 15 విభాగంలో ఎంపికైన ఎన్.లాక్షణ్యస్తుతిలను జెసి అభినందించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ కేకే అకాడమీ ప్రతిభ గల క్రికెట్ క్రీడాకారులను రాష్ట్రానికి అందించడం శుభసూచికమన్నారు. ఈ కార్యక్రమంలో కేకే అకాడమీ స్థాపకులు డి.వంశీ ప్రియ, హెడ్ కోచ్ జానకిరామ్ ఉన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

జిల్లాలో చేపడుతున్న రైల్వే, ఆర్ అండ్‌బి , లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులకు సంబంధించిన వివిధ స్థాయిలోని పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని జెసి అధికారులను ఆదేశించారు. నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో వివిధ స్థాయిల్లోని పెండింగ్ పనులపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. కొండపల్లి – కాజీపేట స్టేషన్ల మధ్య జి.కొండూరు మండలంలోని చెరువు మాధవరం , తెల్లదేవరపాడు , గంగినేనిపాలెం , దుగ్గిరాలపాడు గ్రామాలు, విజయవాడ నార్త్ గుణదల, గొల్లపూడి , జక్కంపూడి గ్రామాలలో రైల్వే డబ్లింగ్ , థర్డ్ లైన్ ఓవర్ రైల్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులకు తుదిదశ పెండింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. జగ్గయ్యపేట ముక్త్యాల వద్ద ఇన్ ల్యాండ్ వాటర్ టెర్మినల్‌కు అవసరమైన పనులు పూర్తి చేయాలని నందిగామ ఆర్డీవోను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్వో కె.మోహన్‌కుమార్, నందిగామ, తిరువూరు ఆర్డీవోలు రవీంద్రరావు, వై.వి ప్రసన్నలక్ష్మి, కలెక్టరేట్ సూపరిండెంటెంట్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా విఎంసి స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్

ప్రజాశక్తి-విజయవాడ: అత్యంత ఉత్సాహ పూరిత వాతావరణంలో విజయవాడ నగరపాలక సంస్థ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్ స్థానిక ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో శుక్రవారం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే మీట్‌ను రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ జ్యోతి వెలిగించి లాంఛనంగా ప్రారంభించారు. పురపాలక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి, జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రుహుల్లా, నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కం, డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతూ శ్రీ శైలజ, వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జి దేవినేని



క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి సురేష్

అవినాష్ గాలిలోకి బెలూన్లను వదిలారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఆట-పాట కార్యక్రమం ద్వారా వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడా స్ఫూర్తితో ప్రజాప్రతినిధులు, ఉద్యోగుల నడుమ వివిధ రకాల క్రీడల పోటీలను ఏర్పాటు చేసేందుకు కమిషనర్ చూపిన చొరవ అభినందనీయమన్నారు. భాగ్యలక్ష్మి, దినకర్ పుండ్కర్



పరుగు పోటీల్లో విఎంసి సిబ్బంది

మాట్లాడుతూ 18న శనివారం క్రికెట్ ఫైనల్, కబడ్డీ, టెన్నీ కాయిట్, వాలీబాల్, త్రోబాల్ వంటి పోటీలతో పాటు తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద గేయాల పోటీలు జరుగుతాయన్నారు. 19 ఆదివారం సాయంత్రం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతి ప్రదానోత్సవం ఉంటుందన్నారు. వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పది టీమ్‌లుగా నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ ఎంతో ఆకర్షణీయంగా నిలిచింది. తొలి రోజు జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో పది టీమ్‌లు తలపడగా కమిషనర్ టీమ్, యుసిడి విభాగం టీమ్ ఫైనల్‌కు చేరుకున్నాయి.